జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523



సంపుటి 5 సంచిక 149 | హైదరాబాద్, మార్చి 22 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00


## ◆కేంద్రంపై పోరాటం.. ◆బీజేపీతో యుద్ధం.. ◆రెండంశాలపై క్లారిటీ ఇచ్చిన సీఎం కేసీఆర్

కొంత గ్యాప్ తర్వాత మళ్లీ మీడియా ముందుకొచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు కేంద్ర ప్రభుత్వంపైనా, భారతీయ జనతా పార్టీ విధానాలపైనా నిప్పులు చెరిగారు. కేంద్రంపై ఇక తగ్గేదేలే అంటూ పోరాటపర్వాన్ని రెండు, మూడు రోజుల్లో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. గత సంవత్సరాంతంలో వినియోగించి.. కేంద్రాన్ని ఇరుకున పెట్టిన ధాన్యం సేకరణ అంశాన్నే ఈ పోరాటానికి తొలి అస్త్రంగా చేసుకుంటున్నారు గులాబీ బాస్. వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాది పాటు ఉద్యమించి, కేంద్రం దిగివచ్చేలా చేసిన పంజాబ్ రైతుల పోరాట స్ఫూర్తినే మార్గంగా కేసీఆర్ ఎంచుకున్నారు. మార్చి 24, 25 తేదీలలో కేంద్రంపై ఉద్యమానికి శ్రీకారం చుడతామని కూడా ముహూర్తాన్ని వెల్లడించేశారు.

## తెలంగాణలో...
# పండిన ప్రతిగింజ కొనాల్సిందే




ఢిల్లీ: ధాన్య సేకరణ విధానాన్ని తొలుత ఎండగట్టిన కేసీఆర్.. రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రానికో విధానం ఏంటని ప్రశ్నించారు. తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నా యంటూనే తెలంగాణలో గిరిజన జనాభా శాతానికి అనుగుణంగా వారి రిజర్వేషన్లను పెంచుకుం టామంటే కేంద్రం అనుమతివ్వడం లేదని నిందారోపణ చేశారు తెలంగాణ ముఖ్యమంత్రి.అయితే.. పోరాటాంశాలు ఎలా వున్నా.. కేసీఆర్ ప్రెస్ మీట్ చూసిన రాజకీయ విశ్లేషకులు మాత్రం ఆయన వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తమవుతున్నారని అంచనా వేయడం ప్రారంభించారు. ముందస్తుగా ఎన్నికలకు వెళుతున్నారా అంటూ మీడియా అడిగితే ఆ కథనాలన్నీ ఊహాగానాలేనని కొట్టి పారేశారు అపర ఛాణక్యునిగా పేరుగాంచిన కేసీఆర్. అంటే ముందస్తు వ్యూహాలు తన వద్ద వున్నాయా ? వుంటే ముందస్తు లేదని ఆయనెందుకు చెప్పారు? ఇలాంటి ప్రశ్నలకు ఒకటే సమాధానం.. ప్రధాన పోటీదారుగా భావిస్తున్న బీజేపీపై యుద్ధం ప్రకటించడం ద్వారా కమలనాథులు ఎన్నికలకు సంసిద్ధం కాకుండా టీఆర్ఎస్ విమర్శలకు, (మిగతా 2లో..)

## దేశంలో ఎక్కడా లేని సమస్య తెలంగాణలోనే ఎందుకు?: పీయూష్ గోయల్



హైదరాబాద్ :తెలంగాణలో యాసంగి ధాన్యం కొనుగోలుపై మరోసారి స్పష్టత ఇచ్చారు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల శాఖ మంత్రి పీయూష్ గోయల్. యాసంగి సీజన్ లోనూ కచ్చితంగా తెలంగాణ నుంచి రా రైస్ కొంటామని ప్రకటించారు. రైతులను ఆదుకోవడం తమ కనీస బాధ్యతని పీయూష్ గోయల్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ విషయంలో కేంద్రానికి సహకరించకుండా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో ఎంపీలు ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు పార్లమెంట్ లో కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను కలిశారు. కేంద్రం యాసంగి ధాన్యం కొనకుండా తెలంగాణకు అన్యాయం చేస్తోందంటూ టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని బద్నాం చేస్తుందని వివరించారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ స్పందిస్తూ.. అసలు రా రైస్ కొనబోమని చెప్పిందెవరు..? దేశవ్యాప్తంగా బియ్యం ప్రొక్యూర్ చేస్తున్నప్పుడు తెలంగాణలో ఎందుకు ఆపుతామో చెప్పాలన్నారు. పక్కా రా రైస్ కొంటామని.. రైతులకు ఇబ్బంది కాకుండా చూడటం తమ కనీస బాధ్యత అని చెప్పారు పీయూష్ గోయల్. అసలు గతంలో ఇస్తానన్న బియ్యాన్నే తెలంగాణ ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వనేలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని సమస్య తెలంగాణలోనే ఎందుకు వస్తుందో టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. పార్లమెంట్ సాక్షిగా గతంలోనే టీఆర్ఎస్ లేవనెత్తిన అంశాలన్నింటికీ సమాధాన మిచ్చామన్నారు.

# సమ్మెకు సై..!

## ఉసురుపోసుకుంటున్న ఉన్నతాధికారులు.. సీనియర్ రెసిడెంట్ వైద్యులకు జీతాలు బంద్

హైదరాబాద్, : రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ బలోపేతానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సకాలంలో కోట్లాది నిధులు సమకూరుస్తున్నా వైద్య, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు కొంత మంది ఉద్యోగుల ఉసురుపోసుకుంటున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అయిదు నెలలుగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నారు. ఫలితంగా ఆ సిబ్బంది కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయి. ఏప్రిల్ -2021లోనే పీజీ కోర్సు పూర్తి చేసి రాష్ట్ర వైద్య విద్యా విభాగంలో కాంట్రాక్టు బేసిక్‌లో సీనియర్ రెసిడెంట్ వైద్యులుగా నవంబరు -2021నుంచి పనిచేస్తున్న దాదాపు 700 మంది సూపర్ స్పెషలిస్టు వైద్యులుకు అయిదు నెలలుగా జీతాలు రావటం లేదు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిగాని లేదంటే శాఖాపరమైన చర్యలు చేపట్టి జీతాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాల్సిన వైద్య విద్య విభాగం ఉన్నతాధికారులు అట్టర్ ఫ్లాఫ్ అవటం, నిర్లక్ష్యంగా వ్యవహరించటమే ఇందుకు కారణమన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొవిడ్ కష్టకాలంలో ప్రాణాలు ఫణంగా పెట్టి వైద్య సేవలు అందించినా జీతాలు మాత్రం ఇవ్వటం లేదని సదరు వైద్యులు వాపోతున్నారు. తాము ఏప్రిల్ -2021నాటికి పీజీ కోర్సు పూర్తి చేశామని, ఆ సమయంలో కరోనా సెకండ్ వేవ్ కొనసాగుతుండటంతో వైద్య సేవల అవసరం దృష్ట్యా నెలపాటు(మే నెల) అదనంగా ఇంటర్న్ షిప్‌లో భాగంగా



వైద్య సేవలు అందించామంటున్నారు. ఆ తర్వాత థర్డ్ వేవ్ విరుచుకుపడటంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు కాంట్రాక్టు సీనియర్ రెసిడెంట్ వైద్యులుగా చేరి గత నవంబరు నుంచి పనిచేస్తున్నారు. జాయిన్ నాటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 5 నెలల జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొవిడ్ కష్టకాలంలో వైద్య సేవలు అందిస్తున్న దాదాపు 700 మంది తాజా సీనియర్ రెసిడెంట్‌లకు అయిదు నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. తమ జీతాల విషయమై డీఎంఈ డా. రమేష్‌రెడ్డికి, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి (మిగతా 2లో..)

## చైనాలో కూలిన బోయింగ్ విమానం..



### 133 మంది మృతి

చైనా: చైనాలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. 133 మంది ప్రయాణికులతో వెళు న్న ఈస్టర్న్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్యాసింజర్ విమానం కూలిపోయింది. నైరుతి చైనాలోని వూహౌ సిటీ సమీపంలోని పర్వతశ్రేణుల్లో సోమవారం విమానం కూలిపోయింది. ఇది బోయింగ్ 737 విమానం. చైనాలోని కున్మింగ్ నుంచి గ్వాంగో సిటీ వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1.11 నిమిషాలకు ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరిన విమానానికి సంబంధించి 2.22 నిమిషాలకి రాడార్‌తో సంబంధాలు తెగిపోయాయి. విమాన ప్రమాదం జరిగిన పర్వత ప్రదేశంలో మంటలు అంటుకున్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకుని, సహాయక చర్యలు చేపట్టింది. అయితే, మృతుల వివరాలు ఇంకా తెలియరాలేదు. ప్రమాద తీవ్రతను బట్టి, విమానంలోని ప్రయాణికులంతా మరణించే అవకాశాలున్నాయని అక్కడి మీడియా కథనం. విమాన ప్రయాణానికి సంబంధించి చైనా అత్యంత భద్రతా ప్రమాణాలు కలిగి ఉంది. ఆ దేశంలో చివరి విమాన ప్రమాదం 2010లో జరిగింది.

## వెనుకబడిన జిల్లాలకు రూ. 2250 కోట్లు..



న్యూఢిల్లీ, : తెలంగాణ రాష్ట్రంలోని 9 వెనుకబడిన జిల్లాల్లో అభివృద్ధి పనుల కోసం ఇప్పటివరకు రూ. 2250 కోట్లను విడుదల చేసినట్లు కేంద్రం స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం నిధులిచ్చినట్టు పేర్కొంది. కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు రేవంత్ రెడ్డి లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో లిఖితపూర్వంగా సమాధానమిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుటిలైజేషన్ సర్టిఫికెట్‌లను సమర్పించిన తర్వాత నీతిఆయోగ్ సిఫార్సుల మేరకు ఈ ప్రత్యేక నిధులు అందించినట్లు తెలిపారు. తేడాది విడుదల చేసిన చివరి విడత రూ. 450 కోట్లకు తెలంగాణ రాష్ట్రం యుటిలైజేషన్ సర్టిఫికెట్లను సమర్పించిందని ఆయన బదులిచ్చారు.

## పాకిస్థాన్ కు అక్రమంగా ట్రమడాల్ డ్రగ్





హైదరాబాద్ నుంచి పాకిస్థాన్ కు అక్రమంగా ట్రమడాల్ డ్రగ్ ఎగుమతిని బెంగళూరు ఎన్‌సిబి అధికారులు అడ్డుకున్నారు. డ్రగ్ ఎక్స్ పోర్టు చేస్తున్న ఫార్మా కంపెనీ డైరక్టర్ సహా నలుగురిని అరెస్ట్ చేశారు. నొప్పి నివారణ కోసం వినియోగించే ట్రమడాల్ డ్రగ్ ను ఎటువంటి అనుమతి లేకుండా పాకిస్థాన్ కు ఎగుమతి చేస్తున్నట్లు ఎన్‌సిబి గుర్తించింది. సంగారెడ్డి జిల్లాలోని ల్యూసెంట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఈ డ్రగ్ ను తరలించినట్లు ఎన్‌సిబి అధికారులు తెలిపారు. గతేడాది 25 వేల కిలోల ట్రమడాల్ డ్రగ్ ను ల్యూసెంట్ కంపెనీ ఎగుమతి చేసిందన్నారు.

## మార్చి 23వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్



హైదరాబాద్ : ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ ఇంటర్ బోర్డు విడుదల చేసింది. మార్చి 23వ తేదీ నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్ ఎగ్జామ్స్ జరుగుతాయని ప్రకటించింది. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ ఒమర్ జలీల్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. కాగా, వాస్తవానికి ఈ ఏడాది ఇంటర్ పరీక్షలను ఏప్రిల్ 22వ తేదీ నుంచి ప్రారంభించాలని ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకోగా.. జేఈఈ పరీక్షలు వాయిదా పడటంతో తెలంగాణ ఇంటర్ పరీక్షలు మే 6వ తేదీ నుంచి మే 23వ తేదీ వరకు జరగనున్నాయి.

# మూలికల వైద్యం పై మొగ్గు చూపుతున్న పల్లె ప్రజలు..

- నాటు వైద్యుల సహకారం ఇంకా ఉపయోగించు కుంటున్నారు
- పూర్వికుల నుంచి వచ్చిన వారసత్వ సంపద అంటున్న మూలికల వైద్యులు

**( జిల్లా కేంద్రంలో ఆయుర్వేద మూలికలు గల్లి గల్లికి రోడ్లపై తాత్కాలిక షెడ్లు వేసి విక్రయిస్తున్నారు. 101 మూలికలతో పలు దీర్ఘకాలిక వ్యాదులతో పాటు , సాదారణ వ్యాదులను నయం చేస్తామని చెప్పుతూ మూలికలు విక్రయిస్తున్నారు.జిల్లా కేంద్రంలో ని నస్పూర్ కమాన్ దగ్గర లో అనంతపురం జిల్లా గుంతకల్లు మండలానికి చెందిన ప్రభుదాస్ మూలికలు విక్రయిస్తున్నాడు. ఐతే మూలికల వైద్యం పై ప్రజలకు ఇంకా నమ్మకం ఉండటం తో మారుమూల గ్రామాల ప్రజలు ఆసక్తి చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు.)**




మంచిర్యాల బ్యూరో, మార్చి 21, ప్రజాపాలన: మూలికల తో వ్యాదులను నయం చేసుకోవడం పల్లెల్లో వైద్య విధానముఇది పెద్దల కాలం మాట. అనగా సుమారు యాబై ఏళ్ల క్రితం మాట. పాత కాలం సంగతులను పల్లెల్లో పెద్దల కాలం మాట అని అంటరు. ఆ రోజుల్లో చిన్న పిల్లలకు, కక్కాయి దగ్గ, బాల గ్రహం, ఎదురు గుతుకులు, తట్టు, అమ్మవారు, గజ్జి, మొదలగు వాదులు వచ్చేవి. పెద్దలకు ఎటు వంటి వ్యాదులు వచ్చేవి కావు. ముసలి తనంలో వచ్చే రోగాలు సామాన్యమే. దెబ్బలు తగలడము, పాము కాటు, తేలు కాటు మొదలగు నవి వుండేవి. అప్పటికింకా ప్రభుత్వ ఆస్పత్రులు పల్లె వాసులకు అందు బాటు లోకి రాలేదు. వచ్చినా పల్లెవాసులకు వాటినిఅవగాహన చేసుకొని ఉపయోగించుకునే తెలివి వారికి లేదు. పల్లె ప్రజలంతా ఈ మూలికల వైద్యం ప ఆదార పడేవారు.

**వ్యాది నయం చేసేదే వైద్యం**

నిజానికి ఎవరైనా తన వ్యాదిని నయం చేస్తే దేవుడి లాంటోడు అంటూ ఆ వ్యక్తి కి అని దండం పెడుతారు. ఎందుకంటే ఆనాటి పల్లె ప్రజలు రైతులు చాల నిజాయితి వరులు,నిక్కచ్చి మనుషులు, ఆనవసరంగా ఎవరైనా ఒక మాట పడరు. ఒకరు అంటే పడరు. ఆంచేత పరాయి ఊరికెళ్లి ఎవరినో బతిమాలి బామాలి మందులు తెచ్చుకోవడమే మిటని దాని పై శ్రద్ధచూపరు. తమకు తెలిసిన వైద్యమో తమ ఇంటి ముందుకు వచ్చిన వైద్యమో దాన్నే ఆశ్ర యించేవారు. అది పల్లె వాసులనైజం.అందు చేత అప్పటికి ఎంతో కాలం ముందు నుండే అమలలో నాటు వైద్యుల సహకారం ఇంకా ఉపయోగించు కునేవారు.ఐతే నేడు ప్రజల్లో మూలికల. వైద్యం పట్ల నమ్మకం, విశ్వాసం కలిగి ఉండటం అచ్చర్యం వేస్తుంది.

**గ్రామంలో పాత తరం ఇంకా గుర్తు చేనుకుంటున్న మూలికలు**

గ్రామాల్లో వృద్దులు పాత కాలంనాటి వైద్యన్ని గుర్తు చేసుకోవడమే కాదు. మూలికల పేర్లు సైతం చెప్పుకోస్తుంటారు.పిల్లలకు వచ్చే కక్కాయి దగ్గుకు, కుక్కను వేలాడ దీసిన గానుగ చెట్టు కాయను పిల్లల మొల తాడులో కట్టే వారు. బాల గ్రహానికి మంత్రం వేసే వారు సైతం వుండే వారు. ఎదురు గుతుకులు అనే వ్యాదికి ఉ ల్లిపాయలను మత్రించి ఇచ్చి తినమనే వారు. అప్పట్లో బామ్మలు, ముస్లిం స్త్రీలుపెద్దజోలెభుజాన వేసుకొని పల్లేల్లో తిరుగుతూ కస్తూరి మాత్రలో, భేది మాత్రలో , పలాన మాత్రలో...... అని అరుస్తూ పల్లెల్లో తిరిగే వారు. వారి వద్ద గుడ్డ మూటల్లో అనెక రకాల మందులు వుండేవి. చిన్నపిల్లకు కస్తూరి మాత్రలు సర్వ రోగ నివారిణి. ప్రతి రోజు చిన్నపల్లలకు ఒక కస్తూరి మాత్రను పాలలోరంగ రించిపాలాడితో పిల్లలకు తాగించే వారు. అలాగేబేది మాత్రలు అప్పుడప్పుడు పిల్లలకు ఇచ్చేవారు. పసి పిల్లలలకు అముదముకూడా తాగించే వారు. అదేవిదంగా కొంత మంది పెద్దలు వారికి తెలిసిన నాటు వైద్యంచేసే వారు. అప్పుడప్పుడు బయటి నుండి ఎవరో వైద్యులు వచ్చి ఏవో మందులు ఇచ్చేవారు. అవి ఎక్కువగా ఆయుర్వేద మందులు. అమ్మవారు,తట్టువంటి అంటు వ్యాదులకు ఎటువంటి మందులు వేయకూడదని నియమం వుండేది. అటు వంటి వ్యాధులు వచ్చిన పిల్లవానిని ఇంట్లో కూర్చో బెట్టి వేపాకు నీళ్లతో స్నానం చేయించి, వేప చిగుర్లను మెత్తగా రుబ్బి దాని దేహమంతా లేపనంగా పూసే వారు. ఆవ్యాధి గ్రస్తులున్న ఇంటి ముందు ఆ ఇంటివారు బూడిదతో ఒక అడ్డ పట్టి వేసే వారు.

**నాటు వైద్యానికి పత్యం తో పాటు అంటూ ముట్టూ ఉండేది**

అనారోగ్యంతో బాధపడుతున్నారు మూలికల వైద్యం తీసుకుంటున్నారంటే.. పత్యం తో పాటు అంటూ ముట్టూ ఉండేది. ఆ ఇంటికిఅంటువున్నదని ఎవ్వరు వెళ్లే వారు కాదు. ప్రతి రోజు వచ్చే....చాకలికూడా ఆ ఇంటికి రారు. బిచ్చ గాళ్లు కూడా ఆ బూడిద గీతను చూసి వెళ్లి పోతారు. అది అంటు వ్యాధి ఐనందున అది ఇతరులకు సోక కూడదని అన్ని జాగ్రత్తలు తీసు కుంటారు. అప్పట్లో ఇటు వంటి అంటు వ్యాదులకు ప్రభుత్వం తరపున కొందరు 'టీకాలు'వేయ డానికి పల్లెల్లోకి వచ్చేవారు. టీకాలు వేయించు కుంటే పిల్లలకుజ్వరంవచ్చేది. దాంతో భయపడి పిల్లలకు టీకాలు వేయించే వారు కాదు. వారికి కనబడకుండా పిల్లలను దాచేవారు. వచ్చిన వారు ఏమి చేయ లేక వెనుదిరిగి పోయే వారు. ఆ తర్వాత కొంత కాలానికి ప్రభుత్వ బడులు వచ్చాక బడిలో చేరాలంటే టీకాలు వేసిన గుర్తు లుంటేనే బడిలో చేర్చు కుంటాము అనే నిభందన కూడా పెట్టారు. పల్లెల్లో తేలు కాటుకు మంత్రాలేసే వారుండేవారు..ఇంత లావు ఉన్నావు తేలు మంత్రం కూడా రాదాఅనే సామెత వీరి నుండే వచ్చింది. పాము కాటుకు 'దండ' వేసే వారుండేవారు. బాదితులు వీరి ఆశ్రయించేవారు. చెవిలో చీము కారుతుంటే పాములను ఆడించే వాడు వచ్చినప్పుడు వాడు నాగు పాము తోకతో చీము కారు తున్న చెవిలో తిప్పేవాడు. కొండ రాజులు కూడా కొన్ని వన మూకి కలను మందులుగా ఇచ్చేవారు. మంత్రాలతో వైద్యం అక్కడక్కడా ఈనాటికి కొనసాగు తున్నది.

**వనర వైద్యం, మంత్రాల వైద్యం ఇవ్వతికి కొంతైనా కొనసాగుతున్నది**

చిట్కా వైద్యం, ఆకు పసరుల వైద్యం, మంత్రాలతో వైద్యం బహు ళ ప్రచారంలో వుండేది. కాలిలో ముల్లు గుచ్చుకుంటే చేతి మీద రుద్దితే కాలిలో విరిగిన ముల్లు బయటకు వచ్చేది. తేలు మంత్రం గాళ్లు, పాము కరిస్తే దండలు వేసే వాళ్లు, జెర్రి కాటుకు ఎర్ర నీళ్లు ఇచ్చేవారు అక్కడక్కడా పల్లెల్లో వుండే వారు. కాని వారు తాము చేసిన పనికి ప్రతి ఫలము ఆశించే వారు కాదు. అంతా ఉచితమే. . చిన్న చిన్న దెబ్బలకు, గాయాలకు ఆకు పసరు వైద్యం పెద్ద వారి అందరికి తెలిసిన విద్యే. మందు కన్నా మందు ఇచ్చే వారి మీద నమ్మకంతో వారికి అ వ్యాది నమయమయేది. ఇది సహజమేగదా..ఈనాడు ఎంత వైద్య విధానము అభివృద్ధి చెందినా.. వైద్యుల వద్దకు, ఆస్పత్రులకు వెళ్లి మందులు తెచ్చుకున్నా పసర వైద్యం, మంత్రాల వైద్యం ఇప్పతికి కొంతైనా కొనసాగు తున్నది. వారికి నమ్మకమున్నది. రోగం నయమవు తిన్నది. రోగికి కావలసిందదే కదా..

## ఈ నెల 26న స్థాయి సంఘ సమావేశాలు

మంచిర్యాల బ్యూరో, మార్చ్ 21, ప్రజాపాలన :జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఈ నెల 26వ తేదీన స్థాయి సంఘ సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేదీన ఉదయం 10 గం?ల నుండి 11 గం?ల వరకు స్థాయి కమిటీ-2 (గ్రామీణాభివృద్ధి), ఉదయం 11 గం?ల నుండి మధ్యాహ్నం 12 గం౹ఎల వరకు స్థాయి కమిటీ-3 (వ్యవసాయం), మధ్యాహ్నం 12 గం?ల నుండి 1 గం?ల వరకు స్థాయి కమిటీ-4 (విద్య, వైద్య సేవలు), మధ్యాహ్నం 1 గం?ల నుండి 2 గం?ల వరకు స్థాయి కమిటీ-5 (మహిళా సంక్షేమము), మధ్యాహ్నం 3 గం౹ఎల నుండి సాయంత్రం 4 గం౹ఎల వరకు స్థాయి కమిటీ-6 (సాంఘిక సంక్షేమం), సాయంత్రం 4 గం౹ఎల నుండి 5 గం౹ఎల వరకు స్థాయి కమిటీ-7 (నిర్మాణ పనులు), స్థాయి కమిటీ-1 (ప్రణాళిక, ఆర్థిక) సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని, గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

## సమ్మెకు సై..!

(మొదటి పేజీ తరువాయి)

రిజ్వికి ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం ఉండటం లేదని సీనియర్ రెసిడెంట్ వైద్యులు వాపోతున్నారు. ఈ 700 మందిలో నీట్ పీజీ ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వైద్యులు కూడా ఉండటం గమనార్హం. ఇప్పటికైనా స్పందించి మే, నవంబరు, డిసెంబరు -2021, జనవరి, ఫిబ్రవరి-2022 కాలానికి జీతాలు చెల్లించాలని వేడుకుంటున్నారు.

**జీతాలు చెల్లించకుంటే సమ్మెకు సై..**

జీతాలు చెల్లించని పక్షంలో సమ్మెకు దిగుతామని సీనియర్ రెసిడెంట్ వైద్యులు హెచ్చరిస్తున్నారు. కొత్తగా చేరిన ఈ 700 మంది సీనియర్ రెసిడెంట్ వైద్యులు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుబంధంగా ఉన్న బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు అందిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన వైద్య కాలేజీల్లో వీరి సేవలు కీలకంగా మారాయి. సీనియర్ రెసిడెంట్ వైద్యులు ఉంటేనే కొత్త కాలేజీలకు నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) అనుమతులు వచ్చే అవకాశం ఉంది. అయిదు నెలలుగా జీతాలు రాని వారిలో కొత్త మెడికల్ కాలేజీలకు అపాయింట్ అయిన స్పెషలిస్టు వైద్యులు కూడా ఉండటం గమనార్హం. ఈ పరిస్థితుల్లో జీతాల కోసం సీనియర్ రెసిడెంట్ వైద్యులు సమ్మెకు దిగితే కొత్త మెడికల్ కాలేజీలకు అనుమతులు, బోధనాసుపత్రుల్లో వైద్య సేవలకు ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉంది.

## ఓడిపోయినా ఆయనే మళ్లీ సీఎం.. ధామీకి మళ్లీ ఛాన్స్



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా పుష్కర్ సింగ్ ధామీ ప్రమాణం చేయనున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చిన ఆయన మాత్రం ఓటమిపాలయ్యారు. దీంతో సీఎం ఎవరవుతారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది. కేంద్ర పరిశీలకులుగా వచ్చిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఉత్తరాఖండ్ బీజేపీ నేతలతో, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో చర్చించారు. ఇవాళ సమావేశమైన బీజేపీ ఎమ్మెల్యేలు ధామీని తమ శాసనసభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. ధామీ సీఎం అయ్యాక ఆరు నెలల్లో ఎమ్మెల్యేగా నెగ్గాల్సి ఉంటుంది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలకు గానూ బీజేపీ 47 చోట్ల గెలిచి తిరుగులేని ఆధిపత్యం ప్రదర్శించింది.

# పండిన ప్రతిగింజ కొనాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలకు సమాధానాలిచ్చుకునే పనిలోనే ఎంగేజ్ చేయాలని కేసీఆర్ భావిస్తున్నారు. పార్టీ శ్రేణులతో ఇటీవల కీలక భేటీలు నిర్వహించారు గులాబీ దళపతి. శనివారం (మార్చి 19న) ఉన్నట్లుండి ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌజ్‌కు పార్టీ సీనియర్లను, అందుబాటులో వున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలను రప్పించుకున్నారు. సోమవారం (మార్చి 21న) పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలతో కీలక భేటీ నిర్వహణకు సంబంధించిన సమాచారమందించారు. భేటీ ఎజెండాపై వారితో చర్చించినా.. దాన్ని మీడియాకు తెలియకుండా గోప్యత పాటించారు. అనుకున్నట్లుగానే మార్చి 21న తెలంగాణ రాష్ట్ర సమితి కీలక నేతల భేటీ జరిగింది. అనంతరం మీడియా ముందుకు వచ్చిన కేసీఆర్.. ధాన్యం సేకరణలో కేంద్రం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టారు. తెలంగాణలో పండిన ప్రతీ గింజను కేంద్రం కొనాల్సిందేనని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తోనే తెలంగాణ మంత్రులు, ఎంపీల బృందాలను న్యూఢిల్లీకి పంపనున్నట్లు వెల్లడించారు. ఈ బృందాలు తొలుత కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రిని కల్వబోతున్నాయి. ఆయన స్పందన ఆధారంగా దీర్ఘ కాలిక ఉద్యమానికి వ్యూహరచన చేసే యోచనలో కేసీఆర్ ఉన్నట్లు సమాచారం. వ్యవసాయ రంగానికి సంబంధించి జాతీయ స్థాయిలో ఒకే విధానం వుండాలని ఆయనంటున్నారు. పంజాబ్ రాష్ట్రంలో పండిన ప్రతీ గింజను కొంటున్న కేంద్రం తెలంగాణ వంటి రాష్ట్రాల విషయంలో ఎందుకు వివక్ష చూపుతోందని కేసీఆర్ ప్రశ్నించారు. కేంద్రం ధాన్యానికి కనీస మద్దతు ధర ఇస్తున్నప్పుడు రా రైస్, బాయిల్డ్ రైస్ అనే అంశాలను ఎందుకు ప్రస్తావిస్తున్నారంటూ సునిశిత ప్రశ్నలు సంధించారు. ధాన్యం సేకరణ, గిరిజన రిజర్వేషన్లతోపాటు దేశ ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలను తాను అస్త్రాలుగా మలచుకోబోతున్నట్లు కేసీఆర్ సంకేతాల్నిచ్చారు. గతంలో 8 శాతం దాటిని దేశ జీడీపీ.. నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ వైఫల్య విధానాల కారణంగా పడిపోతుందని ఆరోపించారు. 8 ఏళ్ళుగా దేశాన్ని పాలిస్తున్న నరేంద్ర మోదీ దేశంలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టునైనా కొత్తగా నిర్మించలేదంటూ తన హయాంలో తెలంగాణలో నిర్మాణం పూర్తి చేసిన కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టును పరోక్షంగా ప్రస్తావించారాయన. మోదీ హయాంలో దేశ అభివృద్ధి తిరోగమనంలో వుందంటూనే దేశప్రజల్లో మరోసారి జాతీయతా భావాన్ని పెంచుతున్న కశ్మీర్ ఫైల్స్ సినిమాను కూడా ప్రస్తావించారు. దేశానికి కశ్మీర్ ఫైల్స్ అవసరం లేదని.. ఇరిగేషన్ ఫైల్స్ కావాలని, ఎకానమిక్ ఫైల్స్ కావాలని కేంద్రానికి హితవు పలికారు. ధాన్యం సేకరణ అంశాన్ని జాతీయ అంశంగా చేసే ప్రణాళికను పరోక్షంగా చెప్పారయన. తెలంగాణలో ఈసారి యాసంగి (రబీ సీజన్)లో 35 లక్షల ఎకరాల్లో వరి ధాన్యం వస్తుందని, 3 లక్షల ఎకరాలు విత్తనాల కోసం రైతులు వాడుకుంటారని, మరో 2 లక్షల ఎకరాలు సొంత అవసరాలకు వాడుకుంటారని.. మిగతా ధాన్యాన్ని కేంద్రం కొనాల్సిందేనని కేసీఆర్ గణాంకాలు కూడా వెల్లడించారు. ఆహార ధాన్య సేకరణ విషయంలో దేశమంతా ఒకే దేశం- ఒకే సేకరణ విధానం ఉండాలన్నారు. ధాన్యం సేకరణలో గతంలోనూ కేంద్రం ఇబ్బందులు పెట్టిందని, యాసంగిలో వచ్చే వరి ధాన్యాన్ని మొత్తం కేంద్రమే కొనుగోలు చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. ధాన్యం సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరి సరిగా ఉంటే ఓకే లేకపోతే ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని తీర్మానించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. పత్రికా ప్రకటనలు, మాటలతో ఆషామాషీగా కాకుండా కార్యాచరణ మేరకు పోరాటం ఉంటుందని, పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేపడతామని, తెలంగాణ ఉద్యమ స్థాయిలో తమ పోరాటం వుంటుందని చెప్పారు. అయితే.. కేవలం ధాన్యం సేకరణ అంశమే కాకుండా జాతీయ స్థాయిలో రైతుకు రాజ్యాంగ రక్షణను డిమాండ్ చేయడం ద్వారా మరిన్ని పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా తమతో కలిసి వచ్చేలా కేసీఆర్ వ్యూహరచన చేస్తున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. రైతాంగానికి రాజ్యాంగ రక్షణ లభించేలా కొత్త చట్టాలను తీసుకొస్తే పార్లమెంటులో కేంద్రానికి సహకరిస్తామని కూడా కేసీఆర్ వ్యూహాత్మక ప్రకటన చేయడం విశేషం. కేంద్రంపైనా.. మరీ ముఖ్యంగా బీజేపీపైనా కేసీఆర్ నిప్పులు చెరగడం వెనుక పెద్ద వ్యూహమే వుందంటున్నారు పొలిటికల్ అనలిస్టులు. ప్రస్తుతానికి ముందస్తు లేదన్న సంకేతాలిచ్చినా కేసీఆర్ వ్యూహాలు ఆ దిశగానే సాగుతున్న సంకేతాలున్నాయంటున్నారు. అయితే.. ముందస్తు లేదన్న ముఖ్యమంత్రి కేసీఆర్.. తన ప్రధాన ప్రత్యర్థి బీజేపీయేనని చెప్పకనే చెప్పారు. బీజేపీపైనా, కేంద్ర ప్రభుత్వ విధానాలపై సుదీర్ఘ కాల ఉద్యమానికి తెరలేపడం ద్వారా బీజేపీని నిరోధించే వ్యూహమే ప్రస్ఫుటమవుతోందంటున్నారు. నిజానికి తెలంగాణ అసెంబ్లీకి 2023 అక్టోబర్, నవంబర్ నెలల్లో ఎన్నికలు జరగాలి. అంటే ఇంకా 18, 19 నెలల సమయం వుంది. కానీ.. పొలిటికల్ హీట్ పెంచేలా పోరాట కార్యాచరణను ఖరారు చేసిన కేసీఆర్.. తమ ప్రత్యర్థి బీజేపీయేనని చాటారు. అంటే వచ్చే ఏడాది, ఏడాదిన్నర కాలమంతా బీజేపీని వీక్ చేసేలా వ్యూహాలను అమలు చేయబోతున్న సంకేతాల్నిచ్చారు. బీజేపీ విస్తరణ వ్యూహాలకు చెక్ పెట్టేలా కౌంటర్ వ్యూహం అమలు పరచబోతున్నారు. ఓవైపు ప్రశాంత్ కిశోర్ సేవలను వినియోగించుకుంటూ గ్రౌండ్ లెవెల్ సర్వేలను తెప్పించుకుంటున్న కేసీఆర్.. బీజేపీనే తమకు ప్రధాన ప్రత్యర్థిగా మారే సంకేతాలను గ్రహించడం వల్లనే పోరాట పంథాను కమలం పార్టీవైపు మరల్చారని అంటున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే 30 అసెంబ్లీ నియోజకవర్గాలలో సర్వే నిర్వహించామని, అందులో 29 సీట్లు టీఆర్ఎస్ పార్టీవేనని తేలినట్లు చెప్పిన గులాబీ దళపతి.. ఇదంతా వచ్చే ఎన్నికలకు సమాయత్తమవడంలో భాగమేనని చెప్పకనే చెప్పారు. ఎన్నికలు ముందస్తుగా జరుగుతాయా లేక షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయా అన్నది పక్కన పెడితే.. రెండంశాలపై కేసీఆర్ క్లారిటీ ఇచ్చినట్లు భావించాలంటున్నారు రాజకీయ పరిశీలకులు. ఒకటి.. బీజేపీయే తమ ప్రధాన ప్రత్యర్థి అని.. రెండు.. వచ్చే ఎన్నికలకు గ్రౌండ్ వర్క్ ప్రారంభించామని.. కేసీఆర్ పరోక్షంగా తేల్చేశారు. ఇక తేలాల్సింది.. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా అన్నది మాత్రమే.

## భక్తులకు ఇబ్బంది లేకుండా సౌకర్యాల ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి**



మంచిర్యాల బ్యూరో, మార్చ్ 21, ప్రజాపాలన : ఏప్రిల్ 13వ తేదీన ప్రారంభం కానున్న ప్రాణహిత పుష్కరాల సందర్భంగా జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గం కోటపల్లి మండల పరిధిలోని అర్జునగుట్ట, దేవులవాడ ప్రాంతాలలో, వేమనపల్లి మండల పరిధిలో పుష్కర స్నానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పుష్కరఘాట్లు, అవసరమైన పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయా ప్రాంతాలను జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జైపూర్ ఎ.సి.పి. జి.నరేందర్ తో కలిసి పరిశీలించిన అనంతరం సింగరేణి పంప్ హౌజ్లో జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 13 నుండి 24వ తేదీ వరకు 12 రోజుల పాటు జరిగే ప్రాణహిత పుష్కరాలలో భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పుష్కరాలు ప్రారంభం నాటికి నది నీటిమట్టం అంచనా వేయాలని, నీటిమట్టం ఆధారంగా అవసరమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోటపల్లి మండలం దేవులవాడ సమీపంలో వి.ఐ.పి. పుష్కరఘాట్ ఏర్పాటు చేయనుండగా, అర్జునగుట్ట, వేమనపల్లి పుష్కరఘాట్ల వద్ద సాధారణ భక్తుల కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పుష్కరఘాట్ల సంబంధిత రహదారులకు అవసరమైన మరమ్మత్తు పనులతో పాటు పుష్కర ఘాట్ వరకు అప్రోచ్రోడ్ ఏర్పాటు చేయాలని, పుష్కరఘాట్ పరిసర ప్రాంతాలు, రోడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, ఘాట్కు వెళ్ళేందుకు భక్తులకు దారి తెలిసే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. నదీతీరంలో లోతుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అటు వైపుగా భక్తులు వెళ్ళకుండా తగు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని తెలిపారు. నదిలోకి వెళ్ళి స్నానం చేసే వీలు లేని వృద్ధులు, దివ్యాంగుల కోసం అనువైన ప్రదేశంలో పైపైన్ల ద్వారా షవర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాలు నిలుపడం కోసం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయాలని, తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్రశాలలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు వీలుగా తాత్కాలిక గదులు ఏర్పాటు చేయాలని, భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు వైద్య సిబ్బందిని నియమించి అవసరం మేరకు మందులను అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. పుష్కరఘాట్ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, రోడ్లు భవనాల శాఖ ఈ. ఈ రాము, నీటి పారుదల శాఖ ఈ. ఈ. శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఈ. ఈ. ప్రకాష్ జాదవ్, దేవాదాయశాఖ అధికారులు రామారావు, అనూష, సి.ఐ. నాగరాజు, వైస్ ఎం.పి.పి. వాల శ్రీనివాస్ రావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్డీ కోట్ల తొలగింపును పకడ్బందీగా నిర్వహించాలి

**ట్రైనీ కలెక్టర్ బొజ్జా రాహుల్, ఏసిపి స్నేహమేహ్రా**





బోనకల్ , మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి: ఆర్ అండ్ బి ఆక్రమణల తొలగింపు పకడ్బందీగా నిర్వహించాలని ట్రైనీ కలెక్టర్ బొజ్జా రాహుల్, వైరా ఏసీపీ స్నేహ మె హ్రాలు అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలలో, రోడ్లవెంబడి ఆక్రమణలు తొలగింపు చర్యలపై అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముందుగా ఆక్రమణలో ఉన్న బడ్డీకొట్టు లో విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా తొలగింపు చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఆక్రమణల వల్ల సామాన్య ప్రజల రాకపోకలకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగ కుండ ఉండాలని, బడ్డీ కొట్లు అద్దెలకు ఇస్తున్న విషయాన్ని కూడా పరిగణలోకి తీసుకొని ప్రజా ఆస్తుల పరిరక్షణ లో భాగంగా తొలగింపు ల చర్యలను సమర్ధవంతంగా ముగించాలని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది అన్నిచోట్ల నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మధిర సిఐ మురళి, ఎస్ఐ తేజావత్ కవిత, డిప్యూటీ తాసిల్దార్ స్వేత, డి రాజశేఖర్, ఏఈ మురళి, ఆర్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల భాషలో ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం



మధిరమార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో పరిధిలో శుక్రవారం నాడు టీవీఎస్ ప్రభుత్వఉన్నత పాఠశాలలో :2022-23 విద్యా సంవత్సరం నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెడుతున్న నేపథ్యంలో మధిర మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు స్థానిక టి వి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఎల్ ఈ సి పేరుతో ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఎన్రిచ్మెంట్ కోర్స్ మొదటి స్పెల్ లో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. రాష్ట్ర విద్యా శాఖకు అనుబంధంగా అజీమ్ ప్రేమ్ జి యూనివర్సిటీ రూపొందించిన తొమ్మిది వారాల శిక్షణా కార్యక్రమంలో ఇది మొదటి దశ. మొదటి స్పెల్ లో మొత్తం 45 మంది ఉపాధ్యాయులకు శిక్షణకు కేటాయించారు. వీరికి రిసోర్స్ పర్సన్స్ మరియు మెంటర్స్ గా కట్టా శ్రీనివాస్,యం. కళావతి, చావ సునీత లు వ్యవహరిస్తారు. శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఉపాధ్యాయులు ఆంగ్లంలో మాట్లాడటం సులభంగా చేయగలిగితేనే విద్యార్థులు ఇష్టంగా ఆంగ్లమధ్యమంలో ప్రవేశిస్తారని మండల విద్యాధికారి శ్రీ వై ప్రభాకర్ గ తెలియ జేశారు. చొరవతోనే భాషలో ప్రవేశం పెరుగుతుంది అని కోర్సు డైరెక్టర్ నారాయణ అన్నారు. తొమ్మిది వారాల పాటు నడిచే శిక్షణను ఉపయోగించుకొని విద్యార్థులకు మేలు చేయాలని ప్రధాన ఉపాధ్యాయులు సాయి కృష్ణమాచార్యులు అన్నారు.

## బిజెపి ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ పొట్టి రాములుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



ఇబ్రహీంపట్నం మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి:మండలంలోని ఆదిభట్ల మున్సిపాలిటీ కి చెందిన కౌన్సిలర్ లో బీజేపీ ఫ్లోర్ లీడర్ పొట్టి రాములు జన్మదినం సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పొట్టి శ్రీనివాస్, ప్రముఖ జర్నలిస్టు మల్లేష్, దశరథ బాబు,సుదర్శన్, కుమార్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం లో శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టకు టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి ని ఆహ్వానించిన కమిటీ సభ్యులు



మధిరమార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి మధిర మండలం సిరి పురం గ్రామం సీతా రామ చంద్ర స్వామి దేవాలయం ప్రారంభానికి టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ఆహ్వానిస్తూ ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న మధిర మండల పరిధిలోని సిరిపురం లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామివార్ల విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరుతూ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ని కలిసి ఆయనకు ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు వేమిరెడ్డి లక్ష్మా రెడ్డి, చీదిరాల వెంకటేశ్వర్లు, రామకృష్ణ రెడ్డి అందచేశారు. సోమవారం తాడేపల్లిలోని ఆయన గృహంలో. వైస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు చావల ఆజాద్ చంద్రశేఖర్ తో కలిసి ఆయనను కలిశారు. భగవత్ కార్యానికి తప్ప కుండా హాజరవుతానని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు.

## మార్చి 28 29 తేదీల్లో జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి


**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మదాం శ్రీనివాసరావు**



బోనకల్, మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి: భారతదేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేస్తున్న మోడీ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం మధిర ఏ ఎల్ వో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. భవన నిర్మాణ కార్మికుల చట్టాల రద్దుకు, సిమెంటు ఇనుము ,ఇసుక పెరిగిన అధిక ధరలకు వ్యతిరేకంగా, ఈ నెల మార్చి 28 29 తే దీ ల్లో జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా భవన నిర్మాణ కార్మికులకు పిలుపు నిచ్చారు. దేశాన్ని భవన నిర్మాణ కార్మిక చట్టాలను రక్షించుకుందాం అనే నినాదంతో జరుగుతున్న ఈ సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అంతా ఏకమై రెండు రోజులు పనులు బందు చేసి సమ్మె లో పాల్గొనవలసిందిగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు జిల్లా బిల్డింగ్ వర్క్ కు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, సిపిఐ బోనకల్ మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు, ఎర్రుపాలెం సిఐటియు నాయకులు శ్రీనివాస రావు, భరత్, వెంకటేశ్వర్లు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంతో హక్కులు సాధించుకుందాం

**టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రెహమాన్**



ఆసిఫాబాద్ జిల్లా మార్చి 21(ప్రజాపాలన, ప్రతినిధి) : జర్నలిస్టులు ఐక్యమత్యంతో ఉండి హక్కులు సాధించుకుందామని రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం (టియుడబ్ల్యూజే - ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో టియుడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యమత్యంగా ఉంటేనే ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్లను నిర్మించిఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, కోశాధికారి అడప సతీష్, జర్నలిస్టులు ఎస్ వేణుగోపాల్, దేవునూర్ రమేష్, తూమోజు సురేష్ చారి, వారణాసి శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, మిలిన్ కుమార్,భీమ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు పోషకాహారం అంద చేయాలి

**మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అమర్ సింగ్ మీనా అధికారులతో సమీక్షా సమావేశం**




ఆసిఫాబాద్ జిల్లా మార్చి 21(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో రక్తహీనత నివారణ కోసం ప్రతి ఒక్కరికి పోషకాహారం అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ అమర్ సింగ్ మీనా జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న సౌకర్యాలను సంబందించి పరిశీలనలో భాగంగా రెండు రోజుల పాటు కొనసాగనున్నా పర్యటనలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మరో డైరెక్టర్ అభిజిత్ పుఖాన్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో అంగన్ వాడీ కేంద్రాలలో అందిస్తున్న పోషకాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో పూర్తి స్థాయి లో పోషకాహారం అందించాలని అప్పుడే రక్తహీనత నివారణ సాధ్యం అవుతుందన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువ మంది గిరిజనులు నివసిస్తున్నారని వారిలో పోషకాహార లోపం నివారణ కోసం చిరుధాన్యాల తో కూడిన ఆహార పదార్థాలు అందజేస్తున్నామని తెలిపారు. దీనికోసం పైలట్ ప్రాజెక్టు కింద 15 అంగన్వాడీ కేంద్రాలను ఎంపిక చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఈఆర్డిఎ సురేందర్, సావిత్రి, సిడిపిఓలు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్తియైన వారా సంత వేలంపాట



జన్నారం రూరల్, మార్చి 21, ప్రజాపాలన: మండల కేంద్రంలోని ప్రతి రోజు , వారా సంత వేలం పాట పూర్తియిందని పోన్కల్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్ ఈవో విజయ్ కుమార్ తెలిపారు., స్థానిక గ్రామంలో ప్రతి రోజు డేలీ, వారా సంత మంగళవారం జరుగనున్నావి సోమవారం మధ్యాహ్నం పోన్కల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వేలం పాటను నిర్వహించమని తెలిపారు, ప్రతి రోజు వారి సంతను ముడుగు ప్రవీణ్ రెండు లక్షల డేబ్బాయి అరు వేలకు పాట పడి వసపరుచుకుని, అదేవిధంగా వారా సంతను గంగన్న అనే వ్యక్తి అరు లక్షల ఎనుబైవేల రూపాయలకు స్వాదినపరుచుకున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి రమేష్, పోన్కల్ ఉప సర్పంచ్ బాలసాని శీనివాస్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు, జే శీకాంత్, కోడి సృజన్, తదితరులు పాల్గొన్నారు.

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.
ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

1. డాక్టర్ కె వరప్రసాద్, రిటైర్డ్ ప్రిన్సిపల్, స్నేహ క్లబ్ గవర్నర్,బాపట్ల, Rs 1,000/-
2. మండే ప్రభాకర్ రావు, జెడ్పీ స్కూల్ అసిస్టెంట్, బాపట్ల, Rs 1,000/-
3. గోగులముడి మరియన్న, హైదరాబాద్ Rs 1,000/-
4. జి రవి, మౌలాలి, హైదరాబాద్ Rs 2,000/-
5. దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంథని నియోజక వర్గ శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి (తండ్రి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ కీర్తిశేషులు శ్రీపాద రావు జ్ఞాపకార్థం) Rs 50,000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు

మా అకౌంట్ వివరాలు :

Cell No. 9110795033

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

# ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 22, మార్చి 2022

## దూసుకొస్తున్న నాలుగో దశ

కరోనా నియంత్రణ కోసం కేంద్రం తీసుకున్న చర్యల్లో భాగంగా దేశంలో 180కోట్ల వ్యాక్సిన్ డోసుల పంపిణీ విజయవంతంగా పూర్తి అయిందని సంబరపడుతున్న సమయంలో మళ్ళీ కరోనా నాల్గవ దశ ప్రారంభం అవుతున్నట్టుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కరోనా పూర్తిగా తొలగిపోలేదనీ, అది మళ్ళీ విజృంభించవచ్చుని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తూనే ఉంది. కరోనా పుట్టిన చైనాలోనే మళ్ళీ కేసుల సంఖ్య పెరుగుతుండటంతో 12 నగరాల్లో లాక్‌డౌన్ ప్రకటించారు. చైనాకు ప్రయాణాలను నియంత్రిస్తున్నారు. చైనాలోని వూహన్ నగరంలో రెండు సంవత్సరాల క్రితం పుట్టిన కరోనా వైరస్ ప్రపంచంలోని అన్ని దేశాలకూ వ్యాపించి కోట్లాది మందిని రోగగ్రస్తులను చేసింది. కరోనా కారణంగా అనారోగ్యమైనవారు కొందరైతే మృతుల సంఖ్య కూడాఆందోళనకలిగించే రీతిలో పెరిగింది. కరోనా పోయింది కనుక కరోనా నియంత్రణ జాగ్రత్తలు ఇక పాటించనవసరం లేదన్న ధీమాతో ఉన్న జనానికి మళ్ళీ హెచ్చరికలు చేయాల్సిన అవసరాన్ని కేంద్రం రాష్ట్రాలకు గుర్తు చేస్తోంది. కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ అన్ని రాష్ట్రాలకూ లేఖలు రాశారు. మళ్ళీ ట్రేసింగ్, టెస్టింగ్, ట్రీట్‌మెంట్ ప్రక్రియలు ప్రారంభించాలని సూచించారు. గతంలో వ్యాక్సిన్ వేయించుకోని వారిని గుర్తించి వెంటనేవారికి టీకాలు వేయాల్సిందిగా రాష్ట్రాలకు ఆయన సూచించారు. వ్యాక్సినేషన్ అనేది మన వ్యక్తిగత ప్రయోజనం కోసమని జనం గుర్తిస్తే ఎటువంటి సమస్యలు ఉండవు. ఆరోగ్యాన్ని కాపాడుకోవ డానికి మన పెద్దలు ఆచరించి, ప్రబోధించిన నియమాలను పాటించకపోవడం వల్లనే కరోనా వైరస్‌లు వ్యాపిస్తున్నాయి. శుచి శుభ్రత అనేది మన పెద్దలు ప్రవేశ పెట్టిన నియమాల్లో ముఖ్యమైనది. బయటికి వెళ్ళి వచ్చిన తర్వాత కాళ్ళు, చేతులు కడుక్కోవడం, బట్టలు మార్చుకోవడం వంటి నియమాలన్నీ మంచికే, ఇప్పుడు కరోనా నియంత్రణ నియమాల్లో కూడాఇవి ఉన్నాయి. చేతులు శుభ్రం చేసుకోవడానికి శానిటైజర్లను వాడాలని సూచిస్తున్నారు. సబ్బుతో ముఖం, కాళ్ళూ, చేతులూ కడుక్కోవడం అనేది అనాదిగామనం పాటిస్తున్న నియమం.అలాగే, బయటకు వెళ్ళొచ్చిన దుస్తులతో భోజనం చేయరాదనీ, ఇంట్లో అందరితో కలివిడిగా తిరగరాదన్న నియమం కూడా ఉంది. దానిని కూడా ఎవరూపాటించడం లేదు. తాము కార్లలో తిరుగొస్తున్నాం కనుక, అటువంటి చాదస్తాలను పాటించక్క రలేదని వాదించేవారు ఉన్నారు.కరోనా సోకిన వారి ద్వారా ఈ వైరస్ వ్యాపించకుండా ఉండటం కోసమే మాస్క్ ధరించాలనే నియమం పెట్టారు. మాస్క్‌లను మొక్కుబడిగా మెడలో వేల్లాడతీసుకోవడం వల్ల ఎటు వంటి ప్రయోజనం లేదు. మాస్క్‌ల ధారణ మన మేలుకేనన్న విషయం ప్రతిపౌరుడూ గుర్తెరగాలి. ఇజ్రాయెల్‌లో కొత్తరకం వేరియంట్, హాంకాంగ్, కొరియాల్లో పరిస్థితి దారుణంగా ఉండటాన్ని రాష్ట్రాలకు రాసిన లేఖల్లో కేంద్ర ఆరోగ్య కార్యదర్శి రాజేష్ భూషణ్ ప్రస్తావించారు. కరోనా తగ్గింది కనుక, శానిటైజర్లు అవసరం లేదన్న వాదన వితండంగానే కనిపిస్తుంది. ఎందుకంటే, చేతులు పరిశుభ్రత కోసమే శానిటైజర్లను ప్రవేశపెట్టారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే మనం తినే ఆహారంలోకి క్రిములు వెళ్ళే ప్రమాదం ఉంది. పీల్చే గాలిలో ధూళి, కంటికి కనిపించని కణాలు ఉంటాయి. అవి మన శ్వాస కోసంలోకి వెళ్ళి రోగాలకు కారణం అవుతాయి. అందుకే మాస్క్ ధరించమని వైద్య రంగానికి చెందిన నిపుణులు హెచ్చరిస్తున్నారు. జాతీయ రోగ నియంత్రణ కేంద్రం, ఐసిఎంఆర్ సూచించిన మార్గదర్శకాలను పాటించాలని రాష్ట్రాలను కేంద్రం అప్రమత్తం చేసింది. అయితే, మన దేశంలో కరోనా వైరస్ తీవ్రత అంతగా లేదు 685 రోజుల తర్వాత 30 వేలకు దిగువన కేసుల సంఖ్య నమోదు అయింది. కరోనా దశలు ప్రారంభమైన తర్వాత ఇంతవరకూ మన దేశంలో నాలుగు కోట్ల30 లక్షల మందికి పైగా కరోనా సోకగా, ఐదు లక్షల 16వేలకు పైగా మరణాలు నమోదు అయ్యాయి. అయితే, కరోనా మరణాలన్నీ అధికారికంగా నమోదు కావడం లేదనీ, కొన్ని రాష్ట్రాల్లో టెస్టులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల కేసుల సంఖ్య తక్కువగా నమోదు అవుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి, మత, సామాజిక పరమైన ఉత్సవాలకు కరోనావల్ల అవరోధం కలగరాదన్న ఉద్దేశ్యంతో కొందరు కరోనా కేసులనూ, మరణాలనూ దాచి పెడుతున్నారన్నవార్తలు కూడావస్తున్నాయి. రోగాన్ని దాచి పెడితే చెంగున నిప్పుకట్టుకున్నట్టు అవుతుందన్నది పెద్దల హిత వాక్యం. దీనిని పాటిస్తే చాలా రోగాలను ఆదిలోనే ట్రేస్ చేసి చికిత్స పొందవచ్చునని వైద్యులు చెబుతున్నారు. కరోనా నాల్గవదశ ప్రారంభంలోనే ఉంది కనుక, జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. అలా అనినిర్లక్ష్యం ఎంత మాత్రం పనికిరాదు.

## తన పేరే స్వరాజ్యం



తలవగానే చైతన్యం
తరలిపోయె తల్లితాను
పోరాడి జీవితాంతం

పద్నాలుగు ఏళ్ల వయసు
బందూకు పట్టి తాను
పీడన ఎదిరించింది
దొరల పీచమణచింది

భూస్వాముల బిడ్డయినా
బానిసలకు నాయికగా
బరిలోకే దూకింది
అరుణతార వెలిగింది

సాహసాల చిరునామా

త్యాగనిరతి చిహ్నామామె
ఆశయమే అనవరతం
మహిళ సేవ అంకితం

ఆడంబరమా తెలియదు
అట్టహాసమే ఎరుగదు
కపటం స్వార్థం తలవని
శ్రమజీవుల సమరదీప్తి

తెలంగాణ వీరమాత
తెలుగుజాతి స్ఫూర్తిదాత
చిరకాలం మనతోనే
పయనిద్దాం తన బాటే

–తె.ర.

# నవ సంక్షేమంపై ఆశలు రేపిన విజయం



దేశం యావత్తూ మౌలిక పరివర్తన వైపు నడవాలంటే నాణ్యమైన విద్య తప్పనిసరి. భారతదేశం చారిత్రకంగానే నిరక్షరాస్యత, కుల వివక్షతో కూడినది కాబట్టి గ్రామీణ విద్యలో సంస్కరణలు కీలకమైనవి. ఢిల్లీ తర్వాత పంజాబ్ వంటి రాష్ట్రంలో పూర్తిగా కొత్త ముఖాలతో 'ఆప్' సాధించిన విజయం భారతీయ సంక్షేమ ప్రజాస్వామ్యానికి సరికొత్త దిశను తీసుకొచ్చింది. విభజనానంతర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగును తప్పనిసరి చేస్తూ సంపూర్ణ ఇంగ్లిష్ మీడియం అమలును ప్రారంభించారు. ఏపీలో లాగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడం, ఢిల్లీలో లాగా పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించడం 'ఆప్' ప్రభుత్వం పంజాబ్‌లో కూడా చేస్తే ఆ రాష్ట్ర స్వరూపమే మారిపోతుంది. అయిదు రాష్ట్రాల్లో ఇటీవలే ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. 1. పంజాబ్‌లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఘన విజయం సాధించడం, 2. అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ తుడిచి పెట్టుకుపోవడం. పంజాబ్ వంటి రాష్ట్రంలో పూర్తిగా కొత్త ముఖాలతో ఆప్ సాధించిన విజయం భారతీయ సంక్షేమ ప్రజాస్వామ్యానికి సరికొత్త దిశను తీసుకొచ్చింది. స్వాతంత్ర్యానంతర పంజాబ్‌లో అటు కాంగ్రెస్, ఇటు శిరోమణి అకాలీదళ్ మాత్రమే పాలిస్తూ వచ్చిన పంజాబ్‌లో ఇది సరికొత్త పరిణామమే మరి! ఇందిరాగాంధీ హత్య, తదనంతరం సిక్కులపై దాడుల తర్వాత కూడా పంజాబ్ ఎన్నికల క్షేత్రంలో కాంగ్రెస్ పెద్దగా నష్టపోకుండా తన పట్టును నిలబెట్టుకుంటూ వచ్చింది. మరోవైపున మత ప్రాతిపదికను ఉపయోగిస్తున్నప్పటికీ, మతతత్వాన్ని ప్రేరేపించకుండా మనుగడ సాధిస్తూ వచ్చిన సిక్కు మితవాద పార్టీ అకాలీ దళ్ పంజాబ్‌లో అధికారం కైవసం చేసుకుంటూ వస్తోంది. అయితే పంజాబ్‌లో ప్రపంచీకరణ అనంతర సంక్షేమ చర్యలను ఈ రెండు పార్టీలూ ప్రారంభించలేకపోయాయి. సాంప్రదాయికమైన భూస్వామ్య ప్రభువుల నియంత్రణలోనే ఈ రెండు పార్టీలూ కొనసాగుతూ వచ్చాయి.

### సంస్కరణలు కీలకం...

పూర్తిగా కొత్త ముఖాలతో ఢిల్లీలో ఆప్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి, పేదల అనుకూల సంక్షేమ పథకాలను అది చేపట్టింది. ఆప్ చేపట్టిన సంస్కరణల్లో నాలుగు అతి కీలకమైనవి. పాఠశాల విద్యా సంస్కరణబీ ఆసుపత్రుల సంస్కరణ, ఆరోగ్య సేవల విస్తరణబీ ఢిల్లీ మురికివాడలకు చక్కగా విద్యుత్ సరఫరా (ముంబై, కోల్‌కతా తర్వాత మురికివాడలు ఎక్కువగా ఉన్న నగరం ఢిల్లీ)బీ ఢిల్లీ నగరవాసులందరికీ సమృద్ధిగా నీటి సౌకర్యం కల్పించడం. ఆప్ ఇతర సంస్కరణలను కూడా మొదలెట్టినప్పటికీ ఈ నాలుగు సంస్కరణలూ కీలకమైనవని నా అభిప్రాయం.గత అయిదు దశాబ్దాలకు పైగా కాంగ్రెస్, బీజేపీ రాజకీయ, భావజాలపరమైన ప్రయోగాల నడుమనే జీవిస్తూ వచ్చిన మనకు, ఈ రెండు పార్టీలూ విద్యా, ఆరోగ్య సంస్కరణలను నత్తనడకతో మొదలెట్టాయని తెలుసు. ఈ రెండు పార్టీలూ ప్రజల డిమాండ్ మేరకు కొన్ని సంస్కరణలను తీసుకురాగా, మరికొన్నింటిని ఎన్నికల పోటీలో భాగంగా తీసుకొచ్చాయి.

రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రధానంగా అమలవుతూ వచ్చిన ఈ సంస్కరణ పథకాలు దేశంలో ప్రాంతీయ పార్టీల హవా మొదలైన తర్వాత మాత్రమే వేగం పుంజుకున్నాయి. ఉత్తర భారతదేశంలో 1960లలోనే చరణ్ సింగ్ భారతీయ క్రాంతి దళ్‌తో ప్రాంతీయ పార్టీలు ఉనికిలోకి వచ్చినప్పటికీ, ఉత్తరప్రదేశ్‌లో సోషలిజం సిద్ధాంత భూమికగా కలిగివున్న సమాజ్‌వాదీ పార్టీ, బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ వెలుగులోకి వచ్చిన తర్వాతే ప్రాంతీయ పార్టీల హవా మొదలైంది. అయితే ఈ రెండు పార్టీలూ సంక్షేమ హామీల కంటే దిగువ కులాల ఆత్మగౌరవ సాధనే ప్రధానంగా పనిచేసేవి. పీడిత కులాల ఆత్మగౌరవ నినాదం సైతం ఈ రెండు పార్టీలకు ఎలెక్టోరల్ భూమికను సృష్టించాయి. అయితే ఉత్తరాది రాష్ట్రాల్లో నూతన విద్యా, ఆరోగ్య సంస్కరణలను ఇవి కూడా ప్రారంభించలేకపోయాయి. తర్వాత వచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ సైతం ఎలాంటి ప్రాథమిక సంస్కరణలనూ మొదలెట్టలేకపోయింది. ఈ పార్టీ కూడా దళితుల ఆత్మగౌరవ నినాదాన్నీ, చారిత్రక ప్రతీకలనూ ప్రోత్సహిస్తూ రావడం ద్వారానే మనగలుగుతూ వచ్చింది.


### నాణ్యమైన విద్య మౌలిక అవసరం

భారతీయ గ్రామీణ ప్రజారాశులకు కావలసింది పల్లెల్లో, పట్టణాల్లో ఉంటున్న పాఠశాలల్లో బాల్యం నుంచే చక్కటి విద్య అందుబాటులోకి రావడమే! తమ గ్రామ పరిధిలోనే 1 నుంచి 12వ తరగతి వరకు బాలబాలికలందరూ నాణ్యమైన విద్యను పొందగల గాలి. దేశం యావత్తూ మౌలిక పరివర్తన వైపు నడవాలంటే నాణ్యమైన విద్య తప్పనిసరి అవసరం. భారతదేశం చారిత్రకంగానే నిరక్షరాస్యత, కులపరమైన వివక్షతో కూడిన దేశం కాబట్టి ప్రధానంగా విద్యలో, గ్రామీణ విద్యలో సంస్కరణలు కీలకమైనవి. భారతీయ ప్రజాస్వామ్యం ఎదుగుతున్నందున... భాషా సమానత్వం, మౌలిక వసతుల కల్పన నిత్యం జరగడం వంటివి పాలకవర్గాల ప్రాథమ్యంగా ఉండాలి. కానీ దీర్ఘకాలంగా ఉనికిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గానీ, బీజేపీ గానీ మొదటి నుంచీ ప్రైవేట్ రంగంలో ఇంగ్లిష్ మీడియం, ప్రభుత్వ రంగంలో ప్రాంతీయ భాషా విద్యను ఆయా రాష్ట్రాల్లో అమలు పరుస్తూ వచ్చాయి. ప్రైవేట్ రంగం వ్యూహాత్మకంగా కులీన వర్గాల పిల్లలకు ఇంగ్లిష్ మీడియం విద్యను అనుమతిస్తుండగా, గ్రామీణ పిల్లలు అత్యంత పేలవమైన వాతావరణంలో ప్రాంతీయ భాషా విద్యకు పరిమితం అయిపోతూ వచ్చారు. కమ్యూనిస్టు విద్యావిధానంలో గానీ, ఉదారవాద విద్యా విధానంలో గానీ పేదలకు తమ ప్రాంతీయ భాషా పరిధిలోనే నాణ్యమైన విద్యను అందించడం గురించి గొప్పగా చెబుతూవచ్చాయి. అయితే నాణ్యమైన విద్యను ఉమ్మడి మీడియంతో కలిపి మనదేశంలో ఎన్నడూ చూడలేదు. దేశంలోని పిల్లలందరికీ నాణ్యమైన ఇంగ్లిష్ మీడియం విద్య గురించి మాట్లాడాలంటేనే భయపడే పరిస్థితిని ఏ పార్టీ కానీ మేధావి వర్గం కానీ అధిగమించలేకపోయాయి. 1956లో భాషా ప్రాతిపదికన తెలుగు భాషా ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భాషా ప్రాంతాలకు సంబంధించిన మనోభావాలు పెరుగుతూ వచ్చాయి. 1960లు, 70లలో దేశంలో పలు భాషా ప్రాతిపదిక ఉద్యమాలు చెలరేగాయి. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు స్కూల్ విద్యలో రాష్ట్ర భాషపై దృష్టి పెట్టాయి. కానీ ఇంగ్లిష్, ప్రాంతీయ భాషను సమతౌల్యం చేయడంపై ఇవి ఎలాంటి దృష్టీ పెట్టలేదు. ఇక పాఠశాల మౌలిక వ్యవస్థకు ఇవి ఎలాంటి ప్రాధాన్యమూ ఇవ్వలేదు.

### నమూనా అధ్యయనం చేయాలి

2019లో విభజనానంతర ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు సబ్జెక్టును తప్పనిసరి చేస్తూ మిగతా సబ్జెక్టుల్లో సంపూర్ణ ఇంగ్లిష్ మీడియం అమలును ప్రారంభించారు. అలాగే పాఠశాల మౌలిక అవసరాల కల్పనకు ఆయన కీలక ప్రాధాన్యం ఇవ్వడం మొదలెట్టారు. పిల్లలను పాఠశాలలకు పంపే ప్రతి తల్లి ఖాతాకు 15 వేల రూపాయలను 'అమ్మ ఒడి' పేరుతో ఇస్తూ వచ్చారు. తెలంగాణలో కూడా ఇదే విద్యా నమూనాను 2022-23 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించారు. పంజాబ్ ప్రభుత్వం కూడా ఏపీ నమూనాను అధ్యయనం చేసి అమలు చేస్తుందని ఆశిద్దాం. కోవిడ్-19 సంక్షోభ సమయంలో ఆప్ ప్రభుత్వం ఢిల్లీలో ఆసుపత్రుల మెరుగుదల, క్రమబద్ధీకరణపై చర్యలు తీసుకుని ఆరోగ్య సమస్యను పరిష్కరించింది. అలాగే ఢిల్లీలో నీరు, విద్యుత్ సరఫరా గణనీయంగా మెరుగుపడ్డాయి. కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సహాయం చేయనప్పటికీ ఆప్ ప్రభుత్వం ఇన్ని మార్పులు తీసుకురాగలిగింది. పంజాబ్‌లో ఆప్ ప్రభుత్వం విద్యా, ఆరోగ్య సంస్కరణల ఎజెండాను తీసుకున్నట్లయితే, దేశవ్యాప్తంగా అది గొప్ప ప్రభావం కలిగిస్తుంది. పంజాబ్ లాంటి రాష్ట్రంలో చాలామంది అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా తదితర దేశాలకు వలస వెళ్లడం తెలిసిందే. ఏపీలో లాగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడం, ఢిల్లీలో లాగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను ఆప్ ప్రభుత్వం పంజాబ్‌లో కూడా తీసుకొస్తే ఆ రాష్ట్ర స్వరూపమే మారిపోతుంది.

# అతడు మానవవాద విప్లవకారుడు!



అలుపెరుగని సత్యాన్వేషి, కమ్యూనిస్టు పార్టీ వ్యవస్థాపకుడు, ప్రపంచ మానవ వాద విప్లవకారుడు ఎంఎన్ రాయ్ తీవ్ర జాతీయ వాదంలోంచి, ప్రపంచ కమ్యూనిస్ట్ రాజకీయాలతో మమేకమై, తర్వాత కాలంలో రాడికల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపకుడయ్యారు. ఒక వ్యక్తి శక్తిగా ఎలా మారగలడో తెలుసుకోవాలంటే ఎంఎన్ రాయ్ జీవితాన్ని అధ్యయనం చేయాలి. భారతీయుడైన రాయ్, మెక్సికన్ కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకుడు (1917) కావడమేమిటీ? విచిత్రమని పిస్తుంది. కానీ అది వాస్తవం. ఆయనలోని నిరంతర భావజాల సంఘర్షణ ఆయనని ఏదో ఒక ఆలోచనా ధోరణికి కట్టుబడి ఉండనివ్వలేదు. రాడికల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపనతో పాటూ భారత రాజ్యాంగ చిత్తుప్రతిని కూడా తయారు చేసి, ప్రచురించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిన సమయానికే ఆయన 'నూతన మానవ వాదాని'కి మేనిఫెస్టోను రూపొందించి విడుదల చేశారు. ఒక జీవితకాలంలో ఒక వ్యక్తి ఇన్ని పనులు ఎలా చేయగలిగారన్నది అంతుపట్టని విషయం. డెహ్రాడూన్‌లో తన నివాసమున్న చోటనే 'ఇండియన్ రినైజాన్స్ ఇనిస్టిట్యూట్'ను స్థాపించారు. ఇది ఆ కాలంలో 'హ్యూమనిస్ట్ హౌస్'గా పేరు పొందింది. భారతీయ సమాజంలో మనువాదుల ప్రభావంతో శతాబ్దాలుగా వేళ్ళూనుకుని ఉన్న మతతత్వ భావనకి వ్యతిరేకంగా పనిచేయడమే తన సంస్థ ప్రథమ కర్తవ్యమన్నారు రాయ్. ఎంఎన్ రాయ్ అసలు పేరు నరేంద్రనాథ్ భట్టాచార్య. 21 మార్చి 1887న పశ్చిమ బెంగాల్ 24 ఉత్తర పరగణాల్లో ఒక పూజారి కుటుంబంలో పుట్టారు. బాల్యంలో తండ్రి దీనబంధు భట్టాచార్య దగ్గరే సంస్కృతం, కొన్ని సనాతన శాస్త్రాలు చదువుకున్నారు. అప్పుడే అతనిలో కొత్త ఆలోచనలు ప్రారంభమయ్యాయి. 14 వ ఏట వెళ్ళి 'అనుశీలన్ సమితి' అనే విప్లవ సంస్థలో చేరారు. కానీ కొద్ది కాలానికే ఆ సంఘం నిషేధానికి గురయ్యింది. ఆ తర్వాత జతిన్ ముఖర్జీని కలవడమే తన జీవితంలో ఒక గొప్ప మలుపు అని తన గ్రంథం (చైనాలో నా అనుభవాలు)లో రాసుకున్నారు. బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 'జుగాంతర్' సభ్యులు ఎన్నో కార్యక్రమాలు చేస్తుండేవారు. 1914లో మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమైంది. ఆ కాలంలో రాయ్ జర్మన్ల సహాయంతో బ్రిటిష్ వాళ్లను తరమడానికి ఆయుధాల సేకరణకు ప్రయత్నించారు. 1916లో రాయ్ అమెరికా చేరుకున్నారు. కానీ, బ్రిటిష్ గూఢచారులు అతని కదలికల్ని గమనిస్తూనే ఉన్నారు. రాయ్ శాన్‌ఫ్రాన్సిస్కోలో అడుగు పెట్టగానే అక్కడి ప్రాంతీయ వార్తా పత్రికలో రాయ్ గురించి ఓ సంచలన వార్త ప్రచురితమై ఉంది. "ప్రఖ్యాత బ్రాహ్మణ విప్లవకారుడు, ప్రమాదకారి అయిన జర్మన్ గూఢచారి నరేంద్రనాథ్ భట్టాచార్య అమెరికాలో అడుగు పెట్టాడ"న్నది ఆ వార్త సారాంశం. దొరక్కుండా ఉండటానికి రాయ్ వెంటనే క్యాలిఫోర్నియాకు వెళ్ళిపోయారు. అక్కడ పేరు మార్చుకుని, మానవేంద్రనాథ్ రాయ్ (ఎంఎన్ రాయ్)గా చలా మణీ అయ్యారు. క్యాలిఫోర్నియా నుండి తప్పనిసరై మెక్సికో చేరుకున్నారు. అనతి కాలంలోనే అక్కడి సోషలిస్ట్‌లతో కలిసి 'మెక్సికన్ కమ్యూనిస్ట్ పార్టీ'ని స్థాపించారు. ఆ తర్వాత మూడేళ్ళకు 1920లో మరో ఆరుగురు నాయకులతో కలిసి భారత కమ్యూనిస్ట్ పార్టీని స్థాపించగలిగారు. రాయ్ తర్వాత కాలంలో లెనిన్, స్టాలిన్‌లను కలిసి 1926లో కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ స్థాపించారు. 1930లో ఆయన భారత దేశానికి తిరిగి రాగానే, బ్రిటిష్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. ఆరేళ్ళు జైలు శిక్ష విధించింది. ఆ కాలంలోనే రాయ్ తొమ్మిది సంపుటాల "ప్రిజన్ డైరీలు" రాశారు. జైలు నుండి విడుదలైన తరువాత 1946లో రాయ్ డెహ్రా డూన్‌లో 'ఇండియన్ రినైజాన్స్ ఇనిస్టిట్యూట్' స్థాపించారు. ఆ సంస్థ ఆధునిక భౌతిక శాస్త్ర దృక్కోణంలో మానవ వాదాన్ని ప్రచారం చేసింది. పత్రికలు, పుస్తకాలు ముద్రించడంబీ సభలూ, సమావేశాలే కాదు, కార్యాశాలలు నిర్వహించడం నిరంతరం కొనసాగుతూ ఉండేవి. ఫలితంగానే బలమైన మానవ వాద సాహిత్యం వచ్చింది. రాయ్ జీవితం నుండి, ఆయన ప్రతి పాదించిన రాడికల్ హ్యూమనిజం నుండి దేశంలోని సోషలిస్ట్‌లు, కమ్యూనిస్ట్‌లు, కాంగ్రెస్ వాదులు, పార్టీ రహిత కార్యకర్తలు ఎంతో మంది ప్రేరణ పొందారు. మతతత్వంపై పోరాడిన రాయ్, 25 జనవరి 1954న తన 67వ ఏట, గుండెపోటుతో కన్నుమూశారు. ప్రస్తుత క్లిష్ట పరి స్థితుల్లో మానవవాద ఆలోచనా ధోరణిని బలోపేతం చేసు కోవాల్సి ఉంది. ఈ బాధ్యత దేశంలోని యువతరానిదే!

## ఆర్థిక సాయం అందించిన మిత్రబృందం



కొడిమ్యాల, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాలమండల కేంద్రంకు చెందిన లింగంపల్లి లత గత వారం పాముకాటుతో మృతిచెందారు. కొడిమ్యాల ప్రభుత్వ హై స్కూల్ 1989.90 పదవ తరగతి విద్యార్థులు లత కుటుంబానికి అండగానిలిచారు. సోమవారం లత కుటుంబ సభ్యులను పరామర్శించి 18500 రూపాయలు నగదును కుటుంబ అవసరాల కొరకు అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి ,ఎల్ఐసి ఏజెంట్ గంగాధర్, పి.ఏ.సి.ఎస్.అధ్యక్షులు రాజేందర్, కార్యదర్శి కుర్శిద అహ్మద్ , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేశం, రత్నాకర్, సలాం,జాఫర్, హరికృష్ణ,నాగేల్లి నర్సయ్య,భాస్కర్ రెడ్డి అదిరెడ్డి,సుధాకర్,మిత్రుల బృందం పాల్గొన్నారు.

## ఉద్యోగులకు బదిలీలు సహజం: డిఎస్పి లక్ష్మీనారాయణ

తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : ఉద్యోగ బాధ్యతలు ఎల్లప్పుడూ ఉంటాయని బదిలీలు ఉద్యోగులకు అవుతూనే ఉంటాయని సహజమేనని డిఎస్పి లక్ష్మీనారాయణ అన్నారు రూరల్ సిఐ వీడ్కోలు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ప్రజల సమస్యలను విని పరిష్కరించి కలిగినప్పుడే ప్రజల మన్ననలు పొందుతారు అని ప్రజలతో విభేదాలు పెట్టుకుంటే ఉద్యోగము ఉంటుంది అని అన్నారు ఉద్యోగంలో మంచి పేరు వస్తుందని మంచి పేరు ఎల్లప్పుడూ ఉంటాయని ఆయన అన్నారు తాండూర్ సీఐ ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే వారిని ఏమైనా పెద్ద సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకు వచ్చే వారని డీఎస్పీ



చెప్పారు జలంధర్ రెడ్డి కి ప్రాంతంలో మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయని డిఎస్పీ చెప్పారు జలంధర్ రెడ్డి ఈ స్థితిలో మరి ఒక వదవిలో ఉన్నత వదవులు అందుకోవాలని కోరారు ఇక్కడ బాధ్యతలు తీసుకున్న రాంబాబు సీఐ నాగర్ కర్నూల్ లో పని చేశారని ఈయన కూడా ఒక మంచి పేరు ప్రతిష్టలు వచ్చాయని ఇక్కడ కొంచెం కష్టపడి మంచి పేరు సంపాదించాలని సూచించారు బదిలీ అయిన సిఐ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ తనను మంచిగా ఆదరించిన ప్రజలను ఎప్పుడు మరువలేనని ప్రజా సమస్యలు పరిష్కరించే టప్పుడు సామాజిక బాధ్యతలు తీసుకొని ఒకేసారి చట్టం గురించి ఆలోచించ గలిగే స్థితికి రాదు అని చెప్పారు అదే విధంగా చట్టం తరఫున ఆలోచించినప్పుడు న్యాయం వేరే విధంగా ఉంటుందని చెప్పారు కావున ప్రజలు ప్రజాప్రతినిధులు న్యాయవాదులు విలేఖరులు అందరూ అర్థం చేసుకోవాలని కోరారు ప్రజలకు న్యాయం అందించిన అప్పుడే వారి విధులకు ఉద్యోగాలకు పేరు వస్తాయని ఆయన అన్నారు టౌన్ సీఐ రాజేందర్రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పోలీసులకు తమ సమస్యల ను వివరించి పరిష్కరించుకోవాలని చెప్పారు ఉద్యోగులకు బదిలీల్లో సర్వసాధారణమైన అని చెప్పారు తాండూర్ జెడ్పిటిసి మంజుల మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడంలో జలంధర్ రెడ్డి ముందంజలో ఉన్నారని చెప్పారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి సమస్యలను పరిష్కరించి అక్కడ పరిష్కరించి వారికి ధైర్యం చెప్పే వెళ్లడం బాధాకరం అని ఆమె అన్నారు ఆయన అధికారులు చాలామంది తయారు కావాలని చెప్పారు విధి నిర్వహణలో బాధ్యతలు సామాజిక సేవ న్యాయం అందించగలరని ఆమె అన్నారు యాలాల మండల అధ్యక్షులు బాలేశ్వర గుప్తా మాట్లాడుతూ పోలీసులు ప్రజా సేవల వరిష్కరించడంలో ముందంజలో ఉండడానికి సిఐలు చాలా అవసరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బషీరాబాద్ జెడ్ పి టి సి జిల్లా రేంజ్ ఆఫీసర్ నాగజ్యోతి టిఆర్ఎస్ నాయకులు నర్సింలు గోపాల్ ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ ఆనంద్ స్వామిదాస్ సిపిఐ నాయకురాలు విజయలక్ష్మి టిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు అప్పు నయుం తదితరులు పాల్గొన్నారు

## పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి నియామకం



కోరుట్ల,మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి):పట్టణ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా దండవేని వెంకటేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన కోరుట్ల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు గార్లు నా నియామకానికి సహకరించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినిపెల్లి సత్యంరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మరియు పట్టణ కాంగ్రెస్ కమిటీకి వివిధ విభాగాల అధ్యక్షులకు నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన బాధ్యత సక్రమంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని ఈ సందర్భంగా దండవేని వెంకటేష్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో..

# ముగింపు కళాకారుల నాటక పోటీలు

మధిర మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో గత మూడు రోజుల నుంచి రెండు రాష్ట్రాల నాటక పోటీల్లో భాగంగా సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో లోముగింపు రాష్ట్ర స్థాయి నాటక పోటీల్లో భాగంగా మొదటి ద్వితీయ బహుమతుల రావణ బ్రహ్మపాత్రలోవెంకట స్వామిబ హుమతిఅందుకుంటున్న వెంకటస్వామినాటక పోటీలు గర్జించిన రావణ బ్రహ్మకేరింతలు కొట్టిన కళాకారులులి మధిర పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ కళ్యాణ మండపంలో గత మూడు రోజులుగా మాటూరు పేట శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన తెలుగు రెండు రాష్ట్రాల స్థాయి పౌరాణిక సాంఘిక ఏకపాత్రాభినయం నాటక పోటీలు సోమవారం ముగిసాయి. ఈ పోటీలకు తెలుగు రెండు రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాల నుండి కళాకారులు హాజరై తమ తమ నటనా ప్రదర్శనలతో కళాకారులను మెప్పించారు. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల నుండి అనేక మంది కళాకారులు మధిరలో నిర్వహించిన నాటక పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. హైదరాబాద్ కు చెందిన బాపన్ పల్లి వెంకటస్వామి ప్రదర్శించిన రావణబ్రహ్మ ఏకపాత్రాభినయం కళాకారులను ఉ ద్రూతలూగించింది. ఆయన ప్రదర్శించిన రావణబ్రహ్మ ఏకపాత్రాభినయం పాత్రలో కుమారస్వామి హావభావాలు పాత్రలో లీనమైన తీరు ఎంతో రక్తికట్టించింది. తెలుగు రెండు రాష్ట్రాల స్థాయిలో ఉత్తమ ద్వితీయ బహుమతిని బాపన్ పల్లి వెంకట స్వామి పొందారు. నిర్వాహకులు బాపన్ పల్లి వెంకట స్వామి పేరు ప్రకటించగానే కళాకారులు చప్పట్లతో మద్దతు ప్రకటించడం





విశేషం. గతంలో ఆయన రెండుసార్లు మేకప్ ఆర్టిస్ట్ గా రాష్ట్ర ప్రభుత్వం నుండి నంది అవార్డు సైతం పొందారు. ఏకపాత్రాభినయం పోటీల్లో కేవలం రెండవ ప్రదర్శనలో నే వెంకటస్వామి అత్యంత ప్రతిభ కనబరిచి కళాకారులను మెప్పించి నిర్వాహకులకు చేతులమీదుగా ద్వితీయ బహుమతులు పొందారు అదేవిధంగా ప్రథమ బహుమతిని రాముడు పాత్రధారి పోషించిన బాపిరాజు మూడో బహుమతి చంద్రమతి పాత్రధారి ప్రదర్శించిన సాయి లక్ష్మి చాగంటి పొందారు. ఈ సందర్భంగా మాటూరు పేట శ్రీ సీతారామాంజ నేయ కళాపరిషత్ వ్యవస్థాపకులు గడ్డం సుబ్బారావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో తెలుగు రెండు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక సాంఘిక నాటక పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అదే విధంగా ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో జిల్లా స్థాయిలో కళాకారులకు వన సమారాధన నిర్వహించి ప్రతిభ కనవరిచిన కళాకారులను సన్మానించడం జరుగుతుందన్నారు అంతరించిపోతున్న కళలను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం నాటక పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు కళా పరిషత్ గౌరవ అధ్యక్షులు పుతుంబాకా శ్రీకృష్ణ ప్రసాద్, కార్యదర్శి గడ్డం శ్రీనివాస రావు కళాకారులు టీవీ రెడ్డి, బాబ్జి, లంకా కొండయ్య వనువులేటి నాగేంద్ర శ్రీనివాన రావు సహకారంతో నాటక పోటీలు విజయవంతంగా పూర్తయినట్లు ఆయన తెలిపారు.

## ఎం కె ఆర్ పౌండేషన్ శిక్షణ కు విశేష స్పందన మరో రెండు రోజులపాటు దరఖాస్తుల గడువు పెంపు

ఇబ్రహీంపట్నం మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి :ఎం కె ఆర్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు కు సిద్ధమయ్యా వారికి శిక్షణ ఇవ్వటానికి చేపట్టిన దరఖాస్తుల స్వీకరణకు విశేష స్పందన లభిస్తోందని ఇప్పటికే రెండున్నర వేలకు పైగా అభ్యర్థులు ఉచిత శిక్షణ తరగతులు దరఖాస్తులు చేసుకున్నారని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొనసాగుతున్న దరఖాస్తుల



స్వీకరణ ప్రక్రియను పౌండేషన్ కార్యదర్శి రాజు పర్యవేక్షించారు ఈ సందర్భంగా జేర్కొనీ మాట్లాడుతూ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి చేపట్టిన ప్రభుత్వ ఉద్యోగుల ఉచిత శిక్షణ యజ్ఞంతో ఈ ప్రాంత నిరుద్యోగుల ఆశలుకు కొత్త ఊపిరి వచ్చిందన్నారు ఉచిత శిక్షణ శిబిరం అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జేర్కొని రాజు పిలుపునిచ్చారు.


## రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలి.. ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్**



బోనకల్, మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి: ఢిల్లీ రైతులను కారుతో తొక్కించి రైతులను హత్యచేసిన నిందితులకు బెయిల్ రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేనీ రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ ను స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాదినేని రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీలో సంవత్సరం పైగా ఆందోళన నిర్వహించారన్నారు. ఈ ఆందోళన సమయంలో లక్నో లో కేంద్ర మంత్రి కుమారుడు రైతులపై కారు పోనిచ్చి నలుగురు రైతులు ఆత్మహత్యకు కారణమైన నిందితులకు కోర్టు బెయిల్ ఇవ్వటాన్ని తప్పుబట్టారు. నిందితులకు ఇచ్చిన బెయిల్ ను వెంటనే రద్దు చేసి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతోందని విమర్శించారు. రైతుల ఆందోళన ఫలితంగా రద్దు చేసిన చట్టాలను తిరిగి తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తే, కేంద్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని. ధాన్యం కొనుగోలు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ రైతు సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. రైతులు చేపట్టిన ఆందోళనకు ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సి ఐ టి యు నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, కిలారి సురేష్ శీలం నరసింహారావు, తుళ్లూరు రమేష్, బుక్యా జాలు, తాత వీరయ్య, బండి నాగేశ్వరరావు, నిమ్మల రామారావు, కొంగర భూషయ్య, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, ఉమ్మనేని రవి, బిల్లా విశ్వనాథం, కుక్కల కోటేశ్వరరావు, ఏడునూతల లక్ష్మణరావు, బోయినపల్లి పున్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు ఐద్వా మండల ఉ పాధ్యక్షులు గూగులోతు శారద, నాయకురాళ్లు కొమ్ము కమలమ్మ, నల్లమోతు వాణి, ఉమ్మనేని లక్ష్మి, బంధం వెంకట రాజ్యం, ద్రోణాజుల రత్నకుమారి, కొమ్మినేని శేషమ్మ, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## దంపతులను ఆశీర్వదించిన సర్పంచి నల్లమోతు మోహన్ రావు..



తల్లాడ, మార్చి 21 (ప్రజా పాలన న్యూస్): లితల్లాడ మండలంలోని నరసింహరావుపేట గ్రామానికి చెందిన శనక్కాయల నరసింహారావు కూతురు సరితా, రామారావు నిశ్చితార్థ వేడుక సోమవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపేట గ్రామ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, తెదేపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు, పేరసాని వెంకటేశ్వరరావు, గోపాల రావు, వెంకటేశ్వరరావు, మోహన్ రావు, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.


## ఔట్ సోర్సింగ్ ఉద్యోగి చంద్రయ్య అనుమానాస్పద మృతి



బీరుపూర్, మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి):బీరుపూర్ మండల్ రంగసాగర్ గ్రామానికి చెందిన పడిగెల చంద్రయ్య (35) ఆరోగ్య మిత్రగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తుడు ధర్మపురి మండల్ తీగలధర్మారం గ్రామంలో తన అక్క ఇంటికి శుభకార్యానికి వెళ్లగా ఆదివారం రోజున ఉదయం 9 గం:ల సమయంలో బహుర్భుమికి వెళ్లి వస్తానని తన భార్య కళావతితో చెప్పి బయటకు వెళ్ళగా మధ్యాహ్నం రెండు గంటల వరకు కళావతి ఫోన్ చేయగా చంద్రయ్య ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో సొంత గ్రామం రంగసాగర్ వెళ్లాడని అనుకున్న క్రమంలోనే కాసేపటికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి కళావతికి ఫోన్ చేసి చంద్రయ్య చనిపోయాడని చెప్పగా వెంటనే తన బంధువులతో కలిసి ఘటన స్థలానికి చేరుకోగా సంఘటన స్థలంలో చంద్రయ్య మెడపై గాయాలతో కడుపులో కరెంట్ షాక్ తో కాలిన గాయాలతో చనిపోయి ఉన్నాడని అక్కడే కరెంట్ షాక్తో చనిపోతే ఎవరిపై అనుమానం రాకుండ చెరువు ప్రక్కకు తీసుకెల్లి పడేశారని భార్య వాపోయింది. మృతునికి 6 సం. కూతురు వైష్ణవి 8 సం. బాబు సాయి వర్షన్ ఉన్నారని నా పిల్లలకు న్యాయం జరగాలని నా భర్త చావుకు కారణమైన వాళ్లని చట్ట ప్రకారంగా శిక్షించాలని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ఆమె భోరున విలపించారు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎల్ వి రెడ్డి

మేడిపల్లి, మార్చి21 (ప్రజాపాలన ప్రతినిధి) : ఉప్పల్ ఇండస్ట్రియల్ అసోసియేషన్ నూతన పాలకవర్గం మండలి అధ్యక్షునిగా ఎల్ .వి. రెడ్డి,



ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గడ్డం రవి కుమార్ ,కంకణాల శ్రీకాంత్ రెడ్డి, సూరం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



హైదరాబాద్ 21 మార్చి ప్రజాపాలన: సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గ శాసనసభ్యులు ఛంటి క్రాంతి కిరణ్ సహకారంతో ఉపాధి హామీ పథకం కింద మునిపల్లి మండలం మేళ సంగెం తదితర గ్రామాల్లో మంజూరైన సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ శ్రీనివాస్ జిల్లా ప్రాయోజిత సభ్యురాలు పైతర మీనాక్షీ సాయికుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గౌడి గామ శైలజ శివశంకర్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లేనివిధంగా ముఖ్యమంత్రి కెసీఆర్ కృషితో గ్రామాలకు మహర్దశ కలుగుతుందన్నారు. అన్ని విధాలుగా మండలాలు అభివృద్ధి వైపు పయనిస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు పి.ఎస్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, ఉప సర్పంచ్ సంగమేశ్వర్, మాజీ సర్పంచులు కవులే అంజయ్య పాపయ్య వార్డు సభ్యులు, నవీన్ మాణిక్యప్ప వీరన్న రామయ్య రాచెప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ మాల యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



కోరుట్ల,మార్చి 21 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణం లోని అంబేడ్కర్ యువజన సంఘం మాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అంబెడ్కర్ యువజన సంఘం అధ్యక్షులుగా పసుల కృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులుగా మ్యకల మహేష్,ప్రధాన కార్యదర్శిగా పొట్ట సురేందర్, కోశాధికారిగా దామ రాజేష్,సహాయ కార్యదర్శి గా కంబ ప్రశాంత్ లు గెలిపొందినట్లు ఎన్నికల నిర్వహణ కమిటీ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అభ్యర్థులు సంఘ అభివృద్ధికి కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## పార్స్ పీలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా యం. రాజేంద్ర ప్రసాద్ నియామకం....



పీలేరు మార్చి 21, ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబెడ్కర్ రాజ్యాధికార సమితి పీలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షుడిగా యం. రాజేంద్ర ప్రసాద్ నియమితుల య్యారు. ఈ మేరకు పార్ట్ రాజంపేట పార్లమెంట్ కన్వీనర్ ఎ. బలరాం యం. రాజేంద్ర ప్రసాద్ ను నియమిస్తు ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలో రాజకీయ అవగాహన ముఖ్య నాయకులతో కమిటీలను నియమిచడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రాగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలో నియమించి రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సందర్భంగా ఆయన పేరుకొన్నారు.యం. రాజేంద్ర ప్రసాద్ నియామకం పట్ల పలువురు బహుజనులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

## ఆలేరు మైనారిటీ విద్యార్థినిలకు వెంటనే న్యాయం జరిపించాలని డిమాండ్ చేసిన జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ



యాదాద్రి భువనగిరి జిల్లా 21 మార్చి ప్రజాపాలన: ఆలేరు మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో నుండి ఒక బాలిక రాసిన ఉత్తరం కలకలం రేపుతోందన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జిల్లా మైనార్టీ అధికారి కి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత రెడ్డికి స్థానిక ఎస్ఐ తో పాటు మీడియా రిపోర్టర్ లకు వేడుకుంటూ ఒక ఉత్తరం రాయడం జరిగింది .ఆ బాలిక ఆవేదనతో రాసిన ఉత్తరాన్ని చదివితే చాలా విస్తుపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. ఆలేరు మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లో పనిచేసే కొంతమంది సిబ్బంది బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని లైంగికంగా వేధిస్తున్నారని మమ్మల్ని వారి బారి నుండి కాపాడాలని పూసగుచ్చినట్లు గా ఆ బాలిక రాసిన లెటర్ చదివితే కళ్ళు చెమ్మగిల్లాయి. 2017 సంవత్సరంలో ఆలేరు నియోజకవర్గ కేంద్రమైన ఆలేరు పట్టణంలోని రోడ్డులో మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభించడం జరిగింది. 5 వ తరగతి నుండి ఇంటర్ మొదటి సంవత్సరం వరకు తరగతులు ప్రారంభించడం జరిగింది ప్రస్తుతం 330 మంది విద్యార్థినిలు చదువుకుంటున్నారు. 9 తరగతి విద్యార్థినీలు 59 మంది 10 తరగతి విద్యార్థినిలు 41 మంది ఇంటర్ మొదటి సంవత్సరం 38 మంది చదువుతున్నారు.ఈ సంఘటనకు సంబంధించిన 6 గురు సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని విద్యార్థినిలకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకట్ స్వామి కౌన్సిలర్ సునీత శ్రీనివాస్ రెడ్డి. వివిధపార్టీలకు చెందిన నాయకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కెసిఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మారుస్తున్నారు: సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు



బోనకల్, మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారి ప్రభుత్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాది నేని రమేష్ అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల స్థాయి విస్తృత సమావేశం గుగులోతు శారద అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని,ఢిల్లీలో రైతులు సంవత్సరానికి పైగా ఆందోళన నిర్వహించారని,ఆందోళన ఫలితంగా రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వం మరల నల్ల చట్టాలను తీసుకువచ్చేందుకు కుట్రపూరితంగా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి నాయకులు గల్లీలో విమర్శలు చేసుకుంటూ ఢిల్లీలో కలిసి కాపురం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి పేద ప్రజల పై అప్పుల భారం మోపారని విమర్శించారు. కెసిఆర్ ఓ మాంత్రికుడు లా వ్యవహరిస్తున్నాడని, ముఖ్యమంత్రి అంటే పాలన చేయాలి కానీ మాయమాటలతో ప్రజలను మోసం చేయడం కాదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు ప్రజల సంపదను కొల్లగొట్టి పెట్టుబడిదారులకు కట్టబెడుతూ అందులో భాగాలు పంచుకుంటున్నారని విమర్శించారు. కేసీఆర్ కోకాపేట భూముల వేలం వేసి అందులో కోట్లాది రూపాయల కాచేశాడని, ధాన్యం కొనుగోలు పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసాల ప్రభుత్వాలని, ఈ ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, మాజీ ఎంపీపీ తుళ్లూరు రమేష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు కిలారి సురేష్, బంధం శ్రీనివాసరావు, ఉమ్మనేని రవి, ఏడునూతన లక్ష్మణరావు, భూక్యా జాలు, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, కొంగర భూషయ్య, బోయినపల్లి వీరబాబు, కుక్కల కోటేశ్వరరావు, శీలం నరసింహారావు, నల్లమోతు వాణి, కొమ్ము కమలమ్మ, కళ్యాణపు శ్రీనివాసరావు, ద్రోణాదుల రత్నకుమారి, తాత వీరయ్య, బండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్లో పానాసెయా స్పైన్ పెయిన్ ఆర్థో స్లీప్ సెంటర్ ప్రారంభం



మేడిపల్లి, మార్చి21 (ప్రజాపాలన ప్రతినిధి): గత 16 సంవత్సరాలుగా వైద్య రంగంలో అత్యంత అరుదైన శస్త్ర చికిత్స ద్వారా స్పైయిన్ ఎండోస్కోపి సర్జరీ ద్వారా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ రమేష్ గాజుల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఉప్పల్ మెట్రో సూపర్ మార్కెట్ వెనుక 17పడకల హాస్పిటల్ అత్యాధునిక పరికరాలతో ఏర్పాటుచేసిన "పానాసెయా" స్పైయిన్ పెయిన్ ఆర్థో స్లీప్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అరుదైన శస్త్రచికిత్స లో స్పైన్ ఎండోస్కోపి సర్జరీ ద్వారా అత్యంత సూక్ష్మమైనస్పైన్ సర్జరీ తో నయం చేయవచ్చని తెలిపారు.దీనితోపాటు డాక్టర్. భానుప్రియ కందగట్ల ఎండి పల్మనాలజీ( స్లీప్ ) ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక జీవనశైలిలో నిద్రరాక బాధపడుతున్న వారికి స్లీప్ వార్మ్ ద్వారా శరీరంలోని రుగ్మతలను కనుగొని మంచి వైద్యం అందించి నిద్రలేమిని దూరం చేస్తున్నట్టు తెలిపారు. దీంతోపాటు అన్ని రకాల వైద్య సేవలను అందించడానికి వైద్య బృందం ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 10 గంటల వరకు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు పూలగండ్ల జంగారెడ్డి, డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ముమ్మరంగా టీకాలు



మధిర మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు ఆజాద్ రోడ్ ఉన్న నారాయణ స్కూలజిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి వైద్యులు డా శశిధర్ సూచనల మేరకు పలు హైస్కూల్స్ నందు 12 నుంచి 14 సంవత్సరాల పిల్లలకు కార్బో వాక్సిన్ కోవిడ్వాక్సిన్వారమెడికల్ సిబ్బంది ద్వారా ఏర్పాటు చేసి టికాలు వేసి ఆన్లైన్ చేసినారు. మధిర టౌన్ లో గర్ల్స్ హైస్కూల్ నారాయణ స్కూల్ టీవిఎం స్కూల్ సిపియస్ స్కూల్ ఇల్లూరు హైస్కూల్ చిలుకూరు హైస్కూల్ నందు విద్యార్థిని, విద్యార్థులకు కార్బో వాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంను పిహెచ్సి దెందుకూరు పబ్లిక్ హెల్త్ నర్స్ రమాదేవి, హెచ్ఎస్ సుబ్బలక్ష్మి హెల్త్ విజిటర్ బి కౌశల్య హెచ్ఈఒ ఎస్ గోవింద్ హెచ్ఎస్ లంకా కొండయ్య ఆయా స్కూల్ హెచ్ఎం లు మరియు ఉపాధ్యాయ లు పారామెడికల్ సిబ్బంది ఎఎన్ఎమ్ జయమ్మ ,భారతి, విజయకుమారి,విజయలక్ష్మి వై లక్ష్మి, నాగమణి అరుణ రాజేశ్వరి విజయకుమారి సునీలారాణి హెల్త్ అసిస్టెంట్ లు గుర్రం శ్రీనివాస్ ఎస్ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఇమిటేషన్ జువలరీ శిక్షణ తరగతులు



ఇబ్రహీంపట్నం మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి :సోమవారం రోజున యాచారం మండల పరిధిలో మేడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ వందరోజులు పూర్తి అయినవారికీ డి ఆర్ డి ఎ - సెర్ప్ ఆధ్వర్యంలో ఉనతిలో వందరోజులు పూర్తయిన 18 సం రాల నుంచి 40 సం రాల లోపు వయసుగల మహిళలకు హోట్ పిషల్ జువలరీ (గిల్టీనగలతయారి) పై శిక్షణ తరగతులు మండల అధ్యక్షురాలు కొప్పుసుకన్యభాష ప్రారంభించడం జరిగింది.ఈకార్యక్రమంలో డి ఆర్ డి ఎస్ డి పి ఎం బాలరాజు ఎంపీడీఓ విజయలక్ష్మి ,సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఏ పీ ఓ లింగయ్య , ఏ పి ఎం సతీష్ ,సీసీలు గణేష్,రాజు,ఉప సర్పంచ్ వార్డుమెంబర్లు ఉపాధిహామీ మహిళలు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకు అవార్డ్స్: మంత్రి తలసాని శ్రీనివాస్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రతిభను వెలికి తీయడంతో పాటు వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించేందుకు అవార్డులు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోషల్ మీడియా లో ప్రజా అభిమానం పొందిన వ్యక్తులను ప్రోత్సహించే ఉద్దేశంతో శ్రీని ఇన్ఫ్రా,యూ మీడియా సంయుక్త ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో ని ఓ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటుచేసిన ఇన్ఫ్లుయెన్స ర్ 2022 అవార్డ్స్ కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పలువురికి అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సైతం వీడియోలు చేసుకునేవారికి తగిన గుర్తింపు రావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రధాన మీడియాతో సమానంగా సమస్యలను వెలికి తీయడం లో సోషల్ మీడియా సైతం తగిన కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు ఆర్ పి పట్నాయక్, కథానాయకురాలు హెబ్బా పటేల్, పూర్ణ, బిగ్ బాస్ సన్నీ, హైపర్ ఆది, హరిప్రియ, నిర్మాతలు అంబికా కృష్ణ, దామోదర ప్రసాద్, ఎం ఎల్ సి రవీందర్ రావు, శ్రీని ఇన్ఫ్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మలుపు

మా అన్న మొదటి పెళ్లి అలా అయిపోయింది. 1967-70 మధ్య జీవితంలో అనేక మలుపులు సంభవించాయి. అవి విద్యార్థిదశ నుండి భవిష్యత్ జీవితాన్ని నిర్ణయించే దశ. నిర్ణయించుకునే దశ. ఈ మూడేళ్ళలో కొందరు జగిత్యాలలో డిగ్రీ చేశారు. కొందరు పోస్టాఫీసులో ఉద్యోగంలో చేరారు. కొందరు ధరూరు క్యాంపులో ఉద్యోగంలో చేరారు. నేను అనేక ప్రయోగాలు చేశాను. నా జీవితమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తంగా కూడా అల్లకల్లోలమైన కాలమది. దేశంలో అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు బదులుగా ఇతర పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తమిళనాడులో సిఎన్. అన్నాదురై నాయకత్వంలో 1967లో డిఎమ్‌కే పార్టీ అధికారంలోకి వచ్చింది. అన్నాదురై రూపాయికే కిలో బియ్యం అనే పథకాన్ని అప్పుడే ప్రవేశపెట్టారు. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసు నాయకత్వంలో సిపిఎం అధికారంలోకి వచ్చింది. ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో రామ్‌మనోహర్ లోహియా, రాజనారాయణసింగ్ వంటివారి ప్రభావంతో రామ్‌నరేష్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లో సోషలిస్టు పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇలా దేశవ్యాప్తంగా స్వాతంత్ర్యం వచ్చిన ఉత్తేజం స్థానంలో ఎదిగివచ్చిన యువతరంలో నిరాశానిస్పృహలు పెరిగాయి. శ్రీశ్రీ ఒక సినిమాలో "స్వాతంత్ర్యం వచ్చెనని సభలే చేసి సంబరపడగానే సరిపోదోయ్" అంటూ అవినీతి, అక్రమాలు, బ్లాక్ మార్కెట్, స్వార్థం గురించి పాట రాశారు.

ప్రపంచవ్యాప్తంగా 1967-69 కాలాన్ని ఇటీవల వచ్చిన 2008లో అమెరికా సంక్షోభం, ఐటి సంక్షోభంతో పోల్చవచ్చు. ఫ్రాన్స్‌లో 1967లో డిగాల్ ప్రభుత్వానికి విద్యార్థులు వ్యతిరేకంగా ఉద్యమించారు. డిగాల్ ప్రభుత్వం రాజీనామా చేసింది. 1966 జనవరిలో లాల్‌బహదూర్ శాస్త్రి మరణం తర్వాత ఇందిరాగాంధీ ప్రధానమంత్రి అయ్యాక కాంగ్రెస్ పార్టీలో చీలికలు వచ్చాయి. కామరాజ్ నాడార్, మొరార్జీ దేశాయ్, నిజలింగప్ప, నీలం సంజీవరెడ్డి తదితరులు సిండికేట్‌గా పిలువబడ్డారు. సామాజిక, ఆర్థిక, కల్లోలను, సంక్షోభాలను ఎదుర్కోవడానికి ఇందిరాగాంధీ రాజభరణాలు రద్దు, బ్యాంకులు జాతీయాకరణ, కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని వ్యతిరేకించి ఆత్మప్రబోధంతో వి.వి. గిరిగారిని రాష్ట్రపతిగా ఎన్నుకునేట్టు చేశారు. ఇలా ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో, అనేక సంఘర్షణలు మొదలయ్యాయి. అదే సమయంలో నక్సల్‌బరి ఉద్యమం కూడా వెల్లువెత్తిన అనేక ఉద్యమాల్లో ఒకటి.

ఇలాంటి ప్రపంచ పరిణామాలు దేశీయ పరిణామాలు సమాజాన్ని, యువతరాన్ని అతలాకుతలం చేశాయి. వ్యక్తిగత జీవితాల్లోను వాటి ప్రభావాలు బలంగా పడ్డాయి. రాష్ట్రస్థాయిలో చూస్తే జై తెలంగాణ ఉద్యమానికి అసంతృప్తి జ్వాలలు రగులుతూ వచ్చాయి. 'విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు' అనే నినాదం రాష్ట్ర వ్యాప్తంగా యువతరం అసంతృప్తిని ప్రకటించడానికి ఒక వేదికైంది. తెలంగాణాలోని ఉద్యోగాలను ఆంధ్రాప్రాంతంవాళ్ళు ఆక్రమిస్తూ రావడంతో ఆంధ్రప్రాంతంలో అసంతృప్తి జ్వాలలు బాగా తగ్గాయి. తెలంగాణాలో బాధలు, సంఘర్షణలు రెట్టింపయ్యాయి. తమకు స్థానికంగా లభించే అవకాశాలు ఆంధ్రావాళ్ళు ఆక్రమించడంవల్ల మరింత నిరాశ పెరిగింది. ఉత్తర తెలంగాణాలో పోచంపాడు ప్రాజెక్టు పనులు వేగం పుంజుకోవడంవల్ల అనేక రకాల ఉద్యోగాలు లభించాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు కొన్ని తెలంగాణవారికి దక్కాయి. కానీ నిరుద్యోగ యువత పెరుగుతూ వచ్చింది. గోపీచంద్‌గారి 'అసమర్థుడి జీవయాత్ర' నవల చదివి నవలలోవలెనే మేంకూడా ఆత్మహత్య చేసుకోవాల్సిందేనా అనే భావం వెన్నాడేది. ఆ నవల ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయి నిరాశలో కుంగిపోయేట్టు చేసే అతిచెడ్డ నవల. ఈ విషయం ఆ తర్వాత నా సాహిత్య ప్రసంగాల్లో బలంగా వివరిస్తూ వచ్చాను. అలా నిరుద్యోగం వంటి బాధల్లో ఉన్నవారిని పాత్రలుగా తీసుకొని వారికి ఆత్మవిశ్వాసం ఇవ్వకుండా, బతుకు గెలుచుకోవడం ఎలానో చెప్పకుండా ఈ నవల ఆ జీవితాన్ని ఇతరులకు చూపడానికి తప్ప అందులోని పాత్రలకు బతకునివ్వడానికి సంబంధించింది కాదు. అనగా నిరుద్యోగుల జీవితాలను తన కథావస్తువుగా తాను చెప్పదలచుకున్నదానికి సాధనగా మలుచుకున్నారే తప్ప, అందులోని పాత్రలను లక్ష్యంగా తీసుకోలేదు. దిగంబర కవిత్వం, తిరగబడు కవులు, పైగంబర కవులు అనే కవితా ఉద్యమాలు 1965-70 మధ్య ఉవ్వెత్తున ముందుకు వచ్చాయి. ఇవన్నీ సంక్షుభిత కల్లోల కాలాన్ని తెలుపుతాయి.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఘనంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయ భూమి పూజ



మధిర మార్చ్ 21 ప్రజాపాలనప్రతినిధి మధిర మండలం సిరిపురం గ్రామంలో సోమవారం నాడుతెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న నేపథ్యంలో సిరిపురం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయానికి జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సిఫారసు మేరకు 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సోమవారం లిశ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయలి నిర్మాణానికి వేద పండితులచే ప్రత్యేక భూమి పూజా కార్యక్రమం నిర్వహించి, ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామం లోని భక్తులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పీటల పై కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తరు నాగేశ్వరరావు, రైతుబంధు కన్వీనర్ చావా వేణు బాబు, గ్రామ సర్పంచ్ పెద్ద బుచ్చయ్య, టిఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కోన నరేందర్ రెడ్డి, భక్తులు సాధినేని సత్యం, నల్లమల్ల అమర్నాథ్ నల్లమల్ల గోపి, నంబూరు శ్రీనివాసరావు, సాధినేని వెంకటేశ్వరరావు, వెలగపూడి శివరాం ప్రసాద్,సురేందర్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నంబూరి శ్రీనివాసరావు, గుర్రాల పెద్ద సైదిరెడ్డి వేమి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,తాళ్లూరి కృష్ణ, తాళ్లూరి ఆంజనేయులు పగిడిపల్లి కోటేశ్వరరావు, తాళ్లూరి విష్ణువర్ధన్, కుడుపు గంటి కృష్ణ, నల్లమల్ల సూరి, పగిడిపల్లి శ్రీను, ఎదుల్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను ప్రతి కార్మికుడు జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ




ఇబ్రహీంపట్నం మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి :యాచారం మండల కేంద్రంలో2022మార్చి28/29 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను ప్రతి కార్మికుడు జయప్రదం చేయాలని గోడ పత్రిక సీఐటీయూ ఆద్వర్యంలో ఆవిష్కరణఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు పెంద్యాల బ్రహ్మయ్య హాజరై మాట్లాడారు.బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే ఎజెండాతో ముందుకు వస్తుందని. కార్మిక వర్గమంతా దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరు పోరాటం చేయాలని. పిలుపునిచ్చారు.ముఖ్యంగానూతన లెబర్ కోడ్ లను రద్దు చేయాలని కనీసం వెతనం అమలుచేయాలని. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, పెంచిన పెట్రోలు డీజిల్ ధరలను తగ్గించాలని,ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని. దేశంలోని అన్ని రంగాల కార్మికులు సమ్మె లోపాల్గొంటారని మన యాచారం మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు.ఆశా కార్యకర్తలు, మధ్యాహ్నం భోజనం కార్మికులు.భవన నిర్మాణం కార్మికులు.ఆమాలీలు.ఆటో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్.కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ రంగాలు , ఐకేపీ సిబ్బంది.విఆర్ఎలు అందరు ఈ రెండు రోజుల సమ్మె పాల్గొని తమ హక్కులకోసం ప్రతి కార్మికుడు, కార్మికురాలు. జయప్రదం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో సుదర్శన్.జంగయ్య.సత్తయ్య.బక్కయ్య. అబ్బయ్య .మైసమ్మ.శాంతమ్మ. సుగుణమ్మ. హంసమ్మ. శివయ్య.ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బర్మని మల్లిఖార్జున్‌కి గౌరవ డాక్టరేట్



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : తమిళనాడు హొసూరులోని ఎవిఎన్ఆర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో తెలంగాణ వీరశైవ లింగాయత లింగబలిజ సమన్వయ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రముఖ సమాజ సేవకులు, బసవ తత్వ రచయిత బర్మని మల్లిఖార్జున్ కి గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించడం జరిగింది. బర్మని మల్లిఖార్జున్ కి గౌరవ డాక్టరేట్ వచ్చిన సందర్భంగా తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బాదిమి శివకుమార్, లింగయత సమాజం రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ముస్తాపురే, తెలంగాణ లింగాయాత యువత హర్షం వ్యక్తం చేశారు. సమాజ సేవకులు, రచయిత, వీర శైవ లింగాయత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మని మల్లికార్జున్ పుట్టిన రోజు వేడుకలో తన సేవలను కొనియాడిన కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు, అభిమానులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ముస్తాపురే, కన్నడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అండ్ ఎడిటర్ ధర్మేంద్ర పూజారి, యూత్ ఐకాన్ సాయి తేజ రావు, విద్యావేత్తలు జగ్ జ్యోతి కౌర్, మహాదేవ్ ముండే తదితరులు పాల్గొన్నారు.

## పచ్చల హరితహారంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ నిఖిల



వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : జిల్లాలో పచ్చదన్నాన్ని పెంపొందించేందుకు హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని జిల్లా కలెక్టర్ నిఖిల అన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా సోమవారం ఫారెస్ట్ నర్సరీలో జిల్లా కలెక్టర్ అధికారులు ప్రజా ప్రతినిధులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ శాఖ ద్వారా నిర్వహించే నర్సరీలలో నాణ్యమైన పెద్ద సైజు మొక్కలు పెంచి రాబోయే హరితహారంలో అవెన్యూ ప్లాంటేషన్ కొరకు అవసరమైన మొక్కలు సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటికే పెద్ద ఎత్తున మొక్కలు నాటడం జరిగిందని, అట్టి మొక్కలను నీరు పోసి సంరక్షించాల్సిన అవసరముందన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో మొత్తం 17 నర్సరీల ద్వారా 8 లక్షల మొక్కలు పెంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంజుల రమేష్, జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, జిల్లా ఫారెస్ట్ అధికారి వేణుమాధవ్, డీపీవో మల్లారెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు, అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ స్థాయిలలో ప్రజావాణి నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ నిఖిల





వికారాబాద్ బ్యూరో 21 మార్చి ప్రజాపాలన : సత్వర సమస్యల పరిష్కారానికి మండల , డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిఖిల తాసిల్దార్ లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని దీన్ని దృష్టిలో పెట్టుకొని మండల స్థాయిలో గురువారం, డివిజన్ స్థాయిలో శుక్రవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు మాత్రమే ప్రతి సోమవారం కలెక్టరేట్లో నిర్వహించే ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి సమస్యలు పరిష్కారించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. మండల స్థాయిలో తాసిల్దార్ లు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా రెవెన్యూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈరోజు ప్రజావాణి కార్యక్రమంలో 238 దరఖాస్తులు వచ్చాయి. అందులో ధరణి, రైతుబంధు సమస్యలతోపాటు రేషన్ కార్డులకై దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమంలో లో వికారాబాద్, తాండూర్ ఆర్ డి వో లు విజయ కుమారి , అశోక్ కుమార్ , కలెక్టరేట్ కార్యాలయ పరిపాలన అధికారి హరిత తో పాటు వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మె మార్చి 28,29 కరపత్రం విడుదల



మంచిర్యాల టౌన్,మార్చి21,ప్రజాపాలన: దేశ వ్యాప్తంగా జరుగు మార్చి 28,29 సమ్మె కు సంబందించిన కరపత్రంను మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఎదుట విడుదల చేయడం జరిగింది .ఈ సందర్భంగా సి ఐ టి యు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోనే ప్రభుత్వానికి ఆదాయం తీసుకువచ్చే కొన్ని లక్షల కోట్ల రూపాయల ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు, కార్పొరేటర్ చేతుల్లో పెట్టె ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కార్మికులకు రక్షణ గా ఉన్నటువంటి చట్టాలను తొలగించే కుట్ర పన్నుతుందని బిజెపి నుండి దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, మన దేశ సంపదను కూడా రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.అందుకే ఈ నెల 28,29వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో ప్రజలు , మేధావులు, విద్యార్థులు,యువత, ఉద్యోగులు,కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు, అభ్యుదయవాదులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం కార్మికులు లక్ష్మి, శారదా, లింగమ్మ, గౌరు,లాస్మక్క నాయకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ పోచమ్మ గుడి నిర్మాణానికి ఆదిభట్ల కౌన్సిలర్ నారాణి మౌనిక, సుధాకర్ గౌడ్ లక్ష 116 లు అందజేత



ఇబ్రహీంపట్నం మార్చి 21 ప్రజాపాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ పరిధిలో మంగళపల్లి పటేల్ గూడ లో గుడి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



దాత వి ఆర్ ఐ ఫౌండర్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిపిసిసి కార్యదర్శి కొత్త కుర్మా శివ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు స్థానిక కౌన్సిలర్ పొట్టి రాములు, నారాణి మౌనిక సుధాకర్ గౌడ్, అనురాధ దర్శన్, పొట్టి శ్రీకాంత్, పొట్టి శ్రీనివాస్, దేవాలయ నిర్మాణం కమిటి అధ్యక్షులు భవాని దేవదాస్, ప్రధాన కార్యదర్శి చూచిగారి శ్రీనివాస్, తులసి గారి నరసింహ, భవాని సర్వేష్, కాలే చంద్రయ్య, తులసి గారి శ్రీనివాస్, తులసి గారికి అశోక్, స్థానిక ప్రజలు పొట్టి రాములు గుడికి స్టీల్ నారాణి మౌనిక సుధాకర్ గౌడ్ లక్ష రూపాయలు విరాళం అందజేశారు కమల యాదగిరి రెండు లక్షల రూపాయల జెడ్ పి టి సి భూపతి గళ్ళ మైపాల్ గుడికి సిమెంటు అందజేస్తారని తెలిపారు.

## పీర్జాదిగూడలో ఆర్ బీ ఎల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవం



మేడిపల్లి, మార్చి21 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 9వ డివిజన్ బిగ్ బజార్ ఎదురుగా ప్రధాన రహదారిలో ఆర్ బి ఎల్ బ్యాంక్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కూమార్ గౌడ్ పాల్గొని స్థానిక కార్పొరేటర్ బచ్చ రాజుతో కలిసి బ్యాంకును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలను అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ డి.హరిశంకర్ రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## మదిర సబ్ డివిజన్ నూతనంగా బాధ్యతలు తీసుకున్న అధికారులు



మధిర: మార్చి 21 ప్రజా పాలన ప్రతినిధి మధిర మండల మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడు విద్యుత్ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతనంగా ఏ డి ఏ ఈ తీసుకున్న విద్యుత్ శాఖ మధిర సబ్ డివిజన్ ఇటీవల కొన్ని కారణాల వల్ల విద్యుత్ అధికారులు బదిలీ అయిన సందర్భంగా సోమవారం నూతన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ డి ఈ గా సి హెచ్ సుధాకర్ బాధ్యతలు స్వీకరించారు. అదేవిధంగా మధిర ఎలక్ట్రికల్ రెవిన్యూ ఆఫీస్ అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ఏ ఏ ఓ గా సిహెచ్ ప్రభాకర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతనంగా బాధ్యత తీసుకున్న వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కరెంటు ఉద్యోగులు



# ఆ కథలను అలా మారిస్తే ఇలా హిట్టైపోయాయ్!



మొదటి నుంచి కూడా మహేశ్ బాబు రీమేకులు చేయడానికి పెద్దగా ఇష్టపడడు. రీమేకుల వలన హీరోకి తన పాత్ర ఎలా ఉంటుందనే విషయంలో ముందుగానే ఒక క్లారిటీ వస్తుంది. ఆ సినిమాకి ఎంత బడ్జెట్ అవుతుంది? ఇతర పాత్రల్లో ఏయే ఆర్టిస్టులు సెట్ అవుతారనేది ముందుగానే ఒక అవగాహనకి రావడానికి అవకాశం ఉంటుంది. అయితే ఒరిజినల్ సినిమాకీ .. రీమేక్ సినిమాకి మధ్య పోలికలు మొదలవుతాయి. ఒరిజినల్ సినిమానే బాగా తీశారనీ .. ఆ సినిమాలో హీరోనే బాగా చేశాడనే విమర్శలు తలెత్తుతాయి. అందువలన మహేశ్ బాబు రీమేకుల జోలికి వెళ్లడు. చాలామంది హీరోలు రీమేకులతో భారీ విజయాలను అందుకుంటున్నప్పటికీ మహేశ్ బాబు మాత్రం తన మనసు మార్చుకునే ప్రయత్నం చేయడు. తన సినిమాలో తర్వాత ఏం జరగనుందనేది ప్రేక్షకుడికి ముందుగానే తెలియకూడదు అనే ఒక సూత్రాన్ని మాత్రం ఆయన పద్ధతిగా ఫాలో అవుతుంటాడు. ఆయన ఉద్దేశ పూర్వకంగా రీమేక్ లు చేయక పోయినా ఆయన చేసిన కొన్ని సినిమాలు చూస్తున్నప్పుడు మాత్రం అంతకుముందు అదే కాన్సెప్ట్ తో వచ్చిన సినిమాలు గుర్తుకురావడం జరుగుతూ ఉంటుంది. ఊరును దత్తత చేసుకుని .. ఆ ఊరు అభివృద్ధికి అడ్డుపడిన కొంతమంది అనివీతిపరులకు బుద్ధి చెప్పే కథగా 'శ్రీమంతుడు' కనిపిస్తుంది. కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా చూస్తే 1984లో బాలకృష్ణ చేసిన 'జననీ జన్మభూమి' సినిమా గుర్తుకువస్తుంది. కె.విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో ఆదరణ పొందలేదు. ఆ కథకి కమర్షియల్ హంగులను జోడించడం వలన 'శ్రీమంతుడు' సూపర్ హిట్ అయింది. ఇక కృష్ణ .. రమేశ్ బాబులతో కలిసి మహేశ్ చేసిన 'ముగ్గురు కొడుకులు' చూస్తే ఎన్టీఆర్ .. మురళీమోహన్ తో కలిసి బాలకృష్ణ చేసిన 'అన్నదమ్ముల అనుబంధం' గుర్తుకు వస్తుంది. మహేశ్ బాబు కెరియర్లో చెప్పుకోదగిన సినిమాలలో 'అతడు' ఒకటిగా కనిపిస్తుంది. ఈ సినిమా చూస్తుంటే గతంలో వెంకటేశ్ చేసిన 'వారసుడొచ్చాడు' కళ్లముందు కదలాడుతుంది. చనిపోయిన వ్యక్తి స్థానంలో వచ్చి ఆ కుటుంబ బాధ్యతలను మోసే ఆ సినిమా కథకి 'అతడు' దగ్గరగా అనిపిస్తాడు. ఇక 'పోకిరి' కూడా అంతే. చిరంజీవి యాక్ట్ చేసిన 'స్టేట్ రౌడీ'కి చాలా దగ్గరగా కనిపిస్తుంది. అంతకుముందు వచ్చిన ఆ సినిమాల కథల్లో మార్పులు చేర్పులు చేసి మరిన్ని కమర్షియల్ హంగులను జోడించడం వలన మహేశ్ సినిమాలు విజయాలను అందుకున్నాయనిపిస్తుంది.

## సమంత - విజయ్ సినిమా పై ఇంట్రెస్టింగ్ రూమర్ !



సెన్సేషనల్ హీరో విజయ్ దేవరకొండ శివ నిర్వాణతో ఒక సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. కాగా తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన హీరోయిన్ గా నటించడానికి మొదట బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీని సంప్రదించారు. అయితే, కియారా వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉండటంతో ఈ ఆఫర్‌ను తిరస్కరించింది. ఆ తర్వాత మేకర్స్ సమంతను హీరోయిన్ గా ఎంపిక చేసుకున్నారు. ప్రస్తుతం ఈ పుకారు బాగా వైరల్ అవుతుంది. ఇక విజయ్ – శివ చిత్రం ఆర్మీ నేపథ్యంలో ఉంటుందని, అందులో విజయ్ మేజర్ పాత్రలో కనిపిస్తారని తెలుస్తోంది. అలాగే ఇందులో ఒక మెచ్యూర్డ్ లవ్ స్టోరీ కూడా ఉంటుందట. శివ నిర్వాణ సినిమా అంటేనే హుందాగా ఉండే ప్రేమ కథలకు కేరాఫ్ అడ్రెస్. అయన గత చిత్రాలు 'మజిలీ, నిన్ను కోరి'లో హృదయానికి హత్తుకునే ప్రేమ కథలు ఉన్నాయి. ఆ తరహాలోనే విజయ్ చిత్రం కోసం కూడా మంచి ప్రేమ కథను రాసుకున్నారట శివ నిర్వాణ.

# మిథాలీ పాత్రలో ఒదిగిపోయిన తాప్సీ..!




ఇప్పటి వరకు వెండితెర మీద అనేక మంది భారతీయ క్రీడాకారులు జీవిత చరిత్రలు ఆవిష్కరించబడ్డాయి. క్రికెటర్స్ లో ఎంఎస్ ధోనీ – అజారుద్దీన్ – కపిల్ దేవ్ బయోపిక్స్ ప్రేక్షకులను అలరించాయి. ఈ క్రమంలో భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ జీవిత కథాంశంతో తెరకెక్కిన "శభాష్ మిథూ" సినిమా బాక్సాఫీస్ వద్దకు వస్తోంది. "శభాష్ మిథూ" చిత్రంలో సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను టైటిల్ రోల్ ప్లే చేసింది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు మంచి స్పందన తెచ్చుకున్నాయి. త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా టీజర్ ను మేకర్స్ తాజాగా రిలీజ్ చేశారు. ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్ మిథాలీ రాజ్ జీవితంలో ఎదుర్కొన్న ఒడిదొడుకులను ప్రధానాంశాలుగా ఈ సినిమా రూపొందింది. వన్డేల్లో వరుసగా 7 హాఫ్ సెంచరీలు.. 4 వరల్డ్ కప్ టోర్నీలలో కెప్టెన్ గా.. టెస్టులో డబుల్ సెంచరీ చేసిన పిన్న వయస్కురాలిగా.. 23 ఏళ్లుగా టీమిండియాకు సేవలందించిన ఏకైక క్రికెటర్ మిథాలీ అని ఈ టీజర్ లో పేర్కొన్నారు. జెంటిల్ మెన్ స్పోర్ట్ లో చరిత్ర సృష్టించడానికి ఆమె ఇబ్బంది పడలేదు.. నిజం చెప్పాలంటే ఆమె చరిత్ర తిరగ రాసిందని తెలిపారు. టీజర్ చివర్లో క్రేజులో బ్యాటింగ్ చేస్తూ.. బాల్ కోసం ఇంటెన్స్ గా చూస్తున్న తాప్సి ని చూపించారు. మిథాలీ రాజ్ పాత్రలో తాప్సీ ఒదిగిపోయినట్లు తెలుస్తుంది. దీని కోసం ఆమె తీవ్రంగా శ్రమించింది. సినిమా సెట్స్ మీదకు వెళ్లక ముందు నుంచే సీరియస్ గా క్రికెట్ ప్రాక్టీస్ చేసింది. బ్యాటింగ్ – బౌలింగ్ లో శిక్షణ కూడా తీసుకుంది. కొన్నేళ్లపాటు భారతీయ మహిళల క్రికెట్ కు సారథ్యం వహించిన లివింగ్ లెజెండ్ మిథాలీ రాజ్ జీవితంలో అనేక అద్భుత ఘట్టాలున్నాయి. ఓ మహిళా క్రీడాకారిణిపై వస్తున్న బయోపిక్ కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే లేటెస్టుగా వచ్చిన టీజర్ లో సినిమాకు సంబంధించిన కంటెంట్ ఏమీ చూపించలేదు. కేవలం మిథాలీ రాజ్ సాధించిన రికార్డులను మరోసారి గుర్తు చేశారు. మరి త్వరలో రాబోయే ట్రైలర్ లో అయినా మిథాలీ జీవిత విశేషాలను ప్రస్తావిస్తారేమో చూడాలి. ఇకపోతే 'శభాష్ మిథు' చిత్రానికి ముందుగా రాహుల్ దొలాకియా దర్శకత్వం వహిస్తున్నారని మేకర్స్ ప్రకటించారు. అయితే ఆయన తప్పుకోవడంతో డైరెక్టర్ శ్రీజిత్ ముఖర్జీ ఈ బయోపిక్ ని తెరకెక్కించే బాధ్యతలు తీసుకున్నారు. వాయ్ కామ్18 స్టూడియోస్ సంస్థ భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ముందుగా ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 2న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు కానీ.. కుదరలేదు. త్వరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. మరి 'శభాష్ మిథూ' సినిమా తాప్సీ పన్నుకు ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

# ఆల్ టైమ్ రికార్డ్ క్రియేట్ చేసిన సూపర్ స్టార్ "పెన్నీ సాంగ్"

సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సరికొత్త చిత్రం సర్కారు వారి పాట. యాక్షన్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో డైరక్టర్ పరశురామ్ దర్శకత్వం వహిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్, ఎంటర్ టైన్మెంట్స్ మరియు 14 రీల్స్ ప్లస్ పతాకం పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలు, వీడియో లకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి విశేష స్పందన లభిస్తోంది. చిత్రం నుండి విడుదల అయిన సెకండ్ సింగిల్ పెన్నీ సాంగ్ కి విశేష స్పందన లభిస్తోంది. ఈ పాట ఇప్పుడు టాలీవుడ్ లో ఆల్ టైమ్ రికార్డ్ క్రియేట్ చేయడం జరిగింది. అంతేకాక తన రికార్డ్ ను తనే బద్దలు కొట్టారు మహేష్. అంతకు ముందు కళావతి పాటకి 24 గంటల్లో 14.78 మిలియన్స్ వ్యూస్ రాగా, 22 గంటల్లో ఈ పెన్నీ సాంగ్ కి 15 మిలియన్స్ కి పైగా వ్యూస్ రావడం విశేషం. అయితే ఫాస్టెస్ట్ 15 మిలియన్స్ వ్యూస్ అందుకున్న సాంగ్ కి టాలీవుడ్ లో రికార్డ్ క్రియేట్ చేయడం తో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం థమన్ అందిస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో జరిగే స్కాం ల ఆధారం గా ఈ చిత్రం నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రం ను మే 12, 2022 న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తుంది.




# ఇది కదా మెగా స్టార్ చిరంజీవి అంటే



ఎవరు అన్నా అనకపోయినా.. మెగాస్టార్ ఇండస్ట్రీకి పెద్ద అంతే. ఎందుకంటే ఆయన రేంజ్ అలాంటిది. ఆయన ఇండస్ట్రీకి చేస్తున్న సేవలు అలాంటివి. ఎన్టీఆర్ ఏ ఎన్నార్ ల తరం తరువాత తెలుగు సినిమా స్వరూపాన్నే మార్చారు చిరంజీవి డాన్సుల్లో ఫైట్స్ లో మేనరిజమ్స్ లో వెండితెరపై విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. డిస్కో డాన్స్ బ్రేక్ డాన్స్ లని తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన ఘనత కూడా చిరంజీవిదే అందుకే ఆయన ఇప్పటికీ ఎప్పటికీ మెగాస్టార్. ఇది మనం మాత్రమే అంటున్న మాట కాదు ఇతర భాషల హీరోలు క్రేజీ స్టార్ లు ముక్త కంఠంతో చెబుతున్న మాట. తెలుగులో నెంబర్ వన్ హీరోగా దశాబ్దాల కాలం పాటు కొనసాగిన ఘనత కూడా ఆయనకే సొంతం. ఒక దశలో స్టార్ గా అత్యధిక పారితోషికం అందుకున్న హీరోగా రికార్డు సాధించారు. 80వ దశకం నుంచి ఆయన టాలీవుడ్ లో హవా అలా కొనసాగింది. ఎవరూ కూడా ఆయన స్థానానికి పోటీపడలేక పోయారు. తెలుగుతో పాటు తమిళ మలయాళ కన్నడ హిందీ భాషల్లో చిరు స్ఫూర్తితో ఇండస్ట్రీలోకి ప్రవేశించి హీరోలుగా మారిన వాళ్లు ఎందరో వున్నారు. మెగాస్టార్ కు వీరాభిమానులుగా మారిన క్రేజీ స్టార్ లు కూడా వున్నారు. బహిరంగ వేదికలపై ఆ విషయాన్ని నిర్మొహమాటంగా వెల్లడించడం విశేషం. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ తొలి సారి కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ మూవీ 'ఆర్ ఆర్ ఆర్' మార్చి 25న విడుదలవుతున్న విషయం తెలిసిందే. రాజమౌళి భారీ స్థాయిలో నిర్మించిన ఈ మూవీ కోసం యావత్ దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం దేశ వ్యాప్తంగా ప్రమోషనల్ ఈవెంట్ లని జోరుగా నిర్వహిస్తున్న అభిమానుల్లో జోష్ ని నింపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం 'ఆర్ ఆర్ ఆర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఢిల్లీలో భారీ స్థాయిలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాజమౌళితో పాటు హీరోలు రామ్ చరణ్ ఎన్టీఆర్ అలియాభట్ లతో పాటు బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ పాల్గొన్నారు. హీరోలతో కలిసి నాటు నాటు సాంగ్ కి స్టెప్పులేసి సందడి చేశారు. అంతే కాకుండా చాలా జాలీగా గడిపారు. అయితే ఈ ఈవెంట్ వేదికగా మెగాస్టార్ చిరంజీవి పై అమీర్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ప్రతీ ఒక్కరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ చరణ్ హీరో అమీర్ ఖాన్ కు తాను పెద్ద ఫ్యాన్ ని అని అన్నారు. ఈ మాటలు విన్న అమీర్ ఖాన్ వెంటనే మైక్ తీసుకుని నేను ముందు నుంచే మీ నాన్న చిరంజీవికి వీరాభిమానిని అని చెప్పి షాకిచ్చారు. బహిరంగ వేదికపై చిరంజీవికి తాను పెద్ద ఫ్యాన్ ని అని అమీర్ ఖాన్ చెప్పడం విశేషం. తాజాగా 'గాడ్ ఫాదర్' సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్న సల్మాన్ ఖాన్ తనకు ఎలాంటి పారితోషికం అవసరం లేదని చిరు పక్కన నటించడమే పెద్ద రెమ్యునరేషన్ అని చెప్పారట. బ్యాక్ టు బ్యాక్ బాలీవుడ్ హీరోలు చిరు గొప్పతనం గురించి చెబుతుంటే ఇది కదా మెగా స్టార్ చిరంజీవి అంటే.. ఇది కదా ఆయన అసలు రేంజ్ అంటే అని అభిమానులు హ్యాపీగా ఫీలవుతున్నారట.

# ఎన్టీఆర్ ఆ రీమేక్

టాలీవుడ్ లో వున్న స్టార్ హీరోల్లో అత్యధిక శాతం రీమేక్ లలో నటించని హీరో ఎవరైనా వున్నారా? అంటే అది యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాత్రమే. ఇప్పటి వరకు ఎలాంటి రీమేక్ చిత్రాల్లో నటించని ఆయనకు ఓ సినిమా రీమేక్ చేస్తే అందులో నటించాలని వుందట. ఈ విషయాన్ని ఇటీవల ఆర్ ఆర్ ఆర్ ప్రమోషన్స్ లో భాగంగా కీరవాణితో జరిపిన ఇంటర్వ్యూలో బయటపెట్టారు ఎన్టీఆర్. స్టార్ హీరో ఎన్టీఆర్ రీమేక్ లపై స్పందించడం ఇదే తొలిసారి కావడంతో తాజా ఇంటర్వ్యూ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. స్వర్గీయ నందమూరి తారక రామారావు నటించిన ఆల్ టైమ్ హిట్స్ ని రీమేక్ చేసే అవకాశం వున్నా.. ఎన్టీఆర్ బయోపిక్ లో నటించమని అడిగినా తాత గారి చిత్రాలని ముట్టుకోనని వాటిని రీమేక్ చేసే సహసం చేయనని చాలా సందర్భాల్లో ఎన్టీఆర్ చెబుతూ వస్తున్నారు. ఆ మటపై ఇప్పటికీ కట్టుబడి వుంటున్నారు. అయితే తాజా గా మాత్రం ఓ రీమేక్ ని చేయాలని వుందని తన మనసులో మాటని బయటపెట్టడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎం.ఎం. కీరవాణితో కలిసి ఎన్టీఆర్ రామ్ చరణ్ ప్రత్యేక చిట్ చాట్ లో పాల్గొన్నారు. అయితే ఈ చిట్ చాట్ లో భాగంగటా కీరవాణి అడిగిన ఓ ప్రశ్నకు ఎన్టీఆర్ తనకు తన తండ్రి హరికృష్ణ నటించిన సీతయ్య చిత్రాన్ని మళ్లీ రీమేక్ చేయాలని వుందనిచెప్పారు.


Sneha TV

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు అధికారులకు నేతలకు వ్యాపారస్తులకు

**గమనిక:**



మాస్టర్ కీ టీవి ఛానల్ లో భద్రాద్రి కొత్తగూడెం రిపోర్టర్ గా పనిచేస్తున్న బి. వెంకట్రావు నేటి నుండి మాస్టర్ కీ టీవీ లేదా స్నేహా టీవీలో కొనసాగడం లేదని తెలియజేస్తున్నాం. అతనితో ఏవైనా లావాదేవీలు కానీ ఇతర ఆర్థిక సంబంధాలు కానీ మా సంస్థతో నిలిపివెయ్యడం జరిగింది. అలాగే ఇందుమూలంగా సదరు వ్యక్తికి పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా మాస్టర్ కీ టీవీ లేదా స్నేహాటీవికి ఏమైనా అడ్వర్టైజ్ మెంట్ బకాయిలు ఉంటే వాటిని తక్షణం చెల్లించి సంస్థ నుండి నో డ్యూ సర్టిఫికెట్ ను పొందగలరని తెలియజేస్తున్నాము.

అలాగే ఇకనుండి మా సంస్థ రిపోర్టర్ అని ఎక్కడా ప్రచారం చేసుకున్నా..అడ్వర్టైజ్ మెంట్స్ వసూలు చేసినా క్రిమినల్ చర్యలు తీసుకోబడునని తెలియజేస్తున్నాము. ఇకనూ సంస్థ పేరు చెప్పినా లోగోను వాడినా క్రింది నంబర్లకు తెలుపగలరు.

Contact No: 8886090484
8886699234



Sneha TV

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు అధికారులకు నేతలకు వ్యాపారస్తులకు

**గమనిక:**

మాస్టర్ కీ టీవి ఛానల్ లో భద్రాచలం రిపోర్టర్ గాపనిచేస్తున్న ఎల్.రాజేష్ నేటి నుండిమాస్టర్ కీ టీవీ లేదా స్నేహా టీవీలో కొనసాగడం లేదని తెలియజేస్తున్నాం. అతనితో ఏవైనా లావాదేవీలు కానీ ఇతర ఆర్థిక సంబంధాలు కానీ మా సంస్థతో నిలిపివెయ్యడం జరిగింది. అలాగే ఇందుమూలంగా సదరు వ్యక్తికి పత్రికాముఖంగా తెలియజేయునది ఏమనగా మాస్టర్ కీ టీవీ లేదాస్నేహాటీవికి ఏమైనా అడ్వర్టైజ్ మెంట్ బకాయిలు ఉంటే వాటిని తక్షణం చెల్లించి సంస్థ నుండి నో డ్యూ సర్టిఫికెట్ ను పొందగలరని తెలియజేస్తున్నాము.

అలాగే ఇకనుండి మా సంస్థ రిపోర్టర్ అని ఎక్కడా ప్రచారం చేసుకున్నా..అడ్వర్టైజ్ మెంట్స్ వసూలు చేసినా క్రిమినల్ చర్యలు తీసుకోబడునని తెలియజేస్తున్నాము. ఇకనూ సంస్థ పేరు చెప్పినా లోగోను వాడినా క్రింది నంబర్లకు తెలుపగలరు.

Contact No: 8886090484
8886699234


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989